
CHAITHANYA RATHAM THURSDAY 9 MARCH 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఎక్కడైతే స్త్రీకి భద్రత, గౌరవం, స్వేచ్ఛ, సాధికారత వుంటాయో ఆ ఇల్లు కాదీ, సమాజం కాదీ సంతోషమయమవుతుంది. మహిళా సమానత్వం కోసం, సాధికారత కోసం ఎల్లప్పుడూ కట్టుబడి వుంటుంది తెలుగుదేశం. ప్రగతి పథంలో ముందుకు సాగుతున్న ప్రతి స్త్రీ మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# నా తల్లి కష్టమే నాకు స్ఫూర్తి

చంద్రబాబు నాయుడు



- మా అమ్మ కష్టం మరెవరికీ రాకూడదు. అందుకే దీపం పథకం తెచ్చా
- నా భార్యే నాకు పెద్ద బహుమానం. ఆమెకు నేనేమి బహుమానం ఇవ్వగలను?
- మహిళా సాధికారతను సాకారం చేసి చూపింది టీడీపీయే
- చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పోరాటం కొనసాగుతుంది.
- మహిళా దినోత్సవ సందర్భంగా పలు ప్రాంతాల్లో మహిళలతో చంద్రబాబు వర్చువల్ సంభాషణ

మా తల్లి చదువుకోలేదు. కానీ నన్ను క్రమశిక్షణతో, ఒక స్ఫూర్తితో పెంచారు. మా తల్లి నన్ను పెంచే విషయంలో పడిన కష్టం చూశాను. వారు మా అమ్మ కట్టెల పొయ్యితో వంట చేసి చాలా ఇబ్బందులు పడేది. మా అమ్మలా ఏ మహిళా కష్టపడకూడదు అని ఆలోచే ఆలోచన చేశాను. ఆ క్రమంలో వచ్చిందే దీపం పథకం' తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వివరంగా చెబుతారు. చంద్రబాబు వక్తృత్వం లో నుంచి వచ్చిన ప్రతి ఆలోచనా... స్త్రీలకు అనుభవం, కళ్లారా చూసిన ప్రజల కష్టాల లోనుంచి ఉద్భవించినదే. చంద్రబాబు అందరిలా ఊహలనుపుడు ఉన్నారు.

II,IIIలో



# అమ్మ లేనిదే జన్మ లేదు

\- నారా లోకేష్



- అసెంబ్లీ సాక్షిగా అమ్మను అవమానించారు
- మహిళలకు పాదాభివందనం
- మహిళా గౌరవం పెంపొందించేలా సిలబస్
- మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో ముఖాముఖి

"అమ్మలేనిదే జన్మ లేదు ... భూమికంటే ఎక్కువభారం మోసేది మహిళలే." అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో వున్న నారా లోకేష్ మహిళా దినోత్సవం సందర్భంగా పీలేరు నియోజకవర్గం చింతపర్తి విడిది కేంద్రం వద్ద మహిళలతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మహిళలకు పాదాభివందనం చేశారు. ఏనాడూ రాజకీయాల్లో లేని మా అమ్మని అసెంబ్లీ సాక్షిగా వైసీపీ నాయకులు అవమానించారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాల ద్వారా మాత్రమే మహిళలకు రక్షణ రాదని, చిన్న వయస్సు నుంచే మగవారికి మహిళల పట్ల గౌరవం పెరిగేలా ప్రత్యేక పాఠ్యాంశాలు వుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేజీ నుంచి పీజీ వరకు మహిళల గొప్పతనం, వారు పడే కష్టాలు తెలిసేలా ప్రత్యేక పాఠ్యాంశాలు పెడతామని చెప్పారు. మహిళా మంత్రులే మహిళలను కించపరిచేలా మాట్లాడటమేమిటని ప్రశ్నించారు. మహిళా మంత్రి అయిన రోజా తనకు చీర, గాజులు పంపుతాను అనటం చూస్తే, మహిళల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత చిన్న చూపు వుందో అర్థమవుతుందన్నారు. జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదని, కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 52వేలమంది మహిళలపై వేధింపులు, 900మంది మందిపై అత్యాచారాలు జరిగాయని వివరించారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే నాగమ్మ అనే మహిళపై అత్యాచారం జరిగితే పోరాడిన దళిత మహిళా నాయకురాలు వంగలపూడి అనితపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారన్నారు. సమావేశంలో తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ

IVలో



# దటీజ్ అమరావతి... !

- ఎడారి, శ్మశానంగా ప్రచారం చేసినా తగ్గని విలువ
- ఎకరా భూమి సగటున రూ.5.5 కోట్లుగా నిర్ణయించిన ప్రభుత్వం
- ప్రభుత్వ ఆధీనంలో 10వేల ఎకరాల భూమి
- అభివృద్ధి చేస్తే లక్షల కోట్ల సంపద
- స్వయం సమృద్ధ నిధిర్గగనంగా ఖ్యాతి



ఆంధ్రప్రదేశ్ లో ఎడారిలోనూ ఎకరం రూ.5 కోట్లు పలుకుతుంది. శ్మశానంలోనూ భూముల ధర అంతకు మించే వుంటుంది. ఈ విచిత్రమైన పరిస్థితి ప్రపంచంలో మరెక్కడా కానరాదేమో. ఇదంతా ఎక్కడా అని ఆశ్చర్య పోనవసరం లేదు. వైసీపీ నాయకులు ఎడారిగా, శ్మశానంగా అభివర్ణించి కుటమొద్ర వేసిన ఆంధ్రప్రదేశ్ రాజధాని

IVలో

చైతన్యరథం

# వాయల్పాడులో యువగళానికి అనూహ్య స్పందన

38వరోజు పాదయాత్రలో పెద్దఎత్తున పాల్గొన్న మహిళలు - మదనపల్లి నియోజకవర్గంలో ప్రవేశించిన యువగళం పాదయాత్ర







టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పీలేరు నియోజకవర్గంలో పూర్తిచేసుకుని బుధవారం సాయంత్రం మదనపల్లి నియోజకవర్గంలో ప్రవేశించింది. 38వరోజు యువగళం పాదయాత్రకు పీలేరు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నాలుగురోజులపాటు పీలేరు నియోజకవర్గంలో విజయవంతంగా సాగిన యువగళం పూలవాండ్లపల్లి వద్ద మదనపల్లి నియోజకవర్గంలో ప్రవేశించింది. పీలేరు నియోజకవర్గంలో వరుసగా నాలుగోరోజు కూడా యువనేత పాదయాత్రకు జనం జేజేలు పలికారు. వాయల్పాడులో యువనేతను చూసేందుకు ప్రజలు



రోడ్లవెంట బారులు తీరారారు. చింతపర్తిలోని బోయపల్లి క్రాస్ వద్దనుంచి పాదయాత్ర ప్రారంభమైంది. తొలుత అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా క్యాంప్ సైట్ లో మహిళలకు పాదాభివందనం చేసిన యువనేత... వారితో సమావేశమై ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం మహిళలు పెద్దఎత్తున యువనేతకు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర జమనపల్లి వద్దకు చేరుకోగానే బాణాసంచా మోతలతో దద్దరిల్లింది. చింతలవారిపల్లిలో మహిళలు యువనేతకు ఎదురేగి హారతులిచ్చి స్వాగతం పలికారు. విటలం గ్రామంలో యువనేతపై పూలవర్షం కురిపించి బాజాభజంత్రీలతో తమ గ్రామంలోకి ఆహ్వానించారు. మధ్యాహ్నం పునుగుపల్లిలో భోజన విరామానంతరం పాదయాత్ర వాయల్పాడు చేరుకున్న సమయంలో అక్కడి ప్రజలు యువనేతకు నీరాజనాలు పలికారు. వాయల్పాడు పట్టణంలో దారిపొడవునా యువతీయువకులు, మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు రోడ్లవెంట బారులు తీరారు.

యువనేత ఎదుట వ్యక్తమైన అభిప్రాయాలు:

వ్యవసాయం చేయాలంటే భయమేస్తోంది!

మల్ రెడ్డి, మాదిగుంతకణం, కోళ్లబయలు గ్రామం, వాయల్పాడు మండలం: వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాను. గత ఏడాది శనగ,టమోటా, వరిపంట వేశాను. భార్య, కొడుకులు, కోడళ్లు అంతా పొలంమీద పనిచేసుకుంటేనే రూ.6లక్షల నష్టం వచ్చింది.



టమోటా పంట చేతికొచ్చే సమయానికి 30కేజీల బాక్స్ రూ.60పలికింది. కూలీకూడా గిట్టుబాటుగాక పంటను చేలోనే వదిలేశాను. గత ప్రభుత్వంలో సబ్సిడీ పోగా డ్రిప్ పైపు 150రూపాయలకు లభించేది. ఇప్పుడు సబ్సిడీ లేకపోవడంతో రూ.400 పెట్టి కొనాల్సి వస్తోంది. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, కూలీల ఖర్చు కూడా భారీగా పెరిగింది. ప్రస్తుతం పొలం దున్ని ఖాళీగా పెట్టాను. టమోటా పంట వేయాలంటే భయమేస్తోంది. జగన్మోహన్ రెడ్డి పేరుకే మా కులపోడు. ఆయన వల్ల






మాకు ఒరిగిందేమీ లేదు. చంద్రబాబు వస్తేనే కష్టాలనుంచి గట్టెక్కుతాం. లేకపోతే పొలాలు అమ్ముకుని వెళ్లాల్స వస్తుంది. మోటార్లకు మీటర్లు పెడతామని వత్తిడిచేసి బలవంతంగా ఆధార్ తీసుకెళ్లారు.

చంద్రబాబు చలవతోనే సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్నాం!

నారాయణరెడ్డి, శ్యామ్, పునీత్ (వాయల్పాడు): మేము ప్రస్తుతం బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్నాం. మేం 2019లో ఎస్వీ యూనివర్శిటీలో ఎంసిఎ పూర్తిచేశాం. ఈరోజు మేం ఉద్యోగాలు చేస్తున్నామంటే చంద్రబాబు చలవే. చంద్రబాబు సిఎం అయి ఉంటే మేం ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రానికి వెళ్లాల్సి వచ్చేది కాదు. ఐటీ మంత్రి అంటే లోకేష్ మాదిరి ఉండాలికానీ



కోడిగుడ్డు అమర్నాథ్ లా కాదు. ఇప్పుడు ఇంజనీరింగ్ , ఎంసిఎ పూర్తిచేసిన వారికి ఎటువంటి ఉద్యోగాలు రావడం లేదు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రీఎంబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో ఫీజులు బకాయిపడి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటే మళ్లీ చంద్రబాబుగారు సిఎం కావాలి. పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు బెంగుళూరు నుంచి వచ్చాం.

చైతన్యరథం

# నా తల్లి కష్టమే నాకు స్ఫూర్తి

(మొదటిపేజి తరువాయి)

బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాయకుడు కాదు. ప్రజల కష్టాలు, కన్నీళ్లను తుడవటమే అజెండా గా ముందుకు సాగుతున్న నికార్సయిన పదహారణాల ప్రజానాయకుడు. " మీ భార్యకు మీరు ఏదైనా బహుమానం ఇస్తున్నారా? అన్న ప్రశ్నకు " నా భార్యే నాకు పెద్ద బహుమానం. ఆమెకు నేనేమి ఇవ్వగలను? అని భార్య గొప్పతనాన్ని సగర్వంగా చెప్పుకునే ధీశాలి. తన భార్య, పారిశ్రామిక వేత్తగా ఎదిగేందుకు అవకాశం కల్పించడం ద్వారా మహిళా సాధికారత ను తన ఇంటి నుంచే ఆచరణాత్మకంగా చూపిన ఆదర్శ నాయకుడు. మహిళా సాధికారత పై వివిధ రాజకీయ పార్టీలు ఎన్ని గొప్పలు చెప్పుకున్నా తెలుగుదేశం పార్టీ మాత్రమే దానిని సాకారం చేసిందనటం లో సందేహం లేదు. మహిళలకు ఆస్తిహక్కు మహిళా విద్యకు ప్రోత్సాహం. మహిళలకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ లు కల్పించటం ద్వారా తెలుగుదేశం పార్టీ సరికొత్త విప్లవాన్ని సృష్టించింది. తెలుగుదేశం పార్టీలో మహిళలకు ఎంతో గౌరవం, ప్రాధాన్యత వుంటుంది. మహిళా దినోత్సవం సందర్భంగా చంద్రబాబు మహిళల గొప్పతనాన్ని వాటి చెబుతూ, వారే తనకు స్ఫూర్తి ప్రదాతలుగా పేర్కొన్నారు. అదే సమయంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో మహిళామణులకు పాదాభివందనం చేసి వారిపట్ల తనకున్న గౌరవభావాన్ని చాటుకున్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రబాబు నాయుడు వివిధ ప్రాంతాలలో వున్న మహిళలతో వర్చువల్ విధానంలో భేటీ అయ్యారు. దాదాపు వంద ప్రదేశాల నుంచి మహిళలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మహిళలు అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు ఇచ్చిన సమాధానాలు ఆయన మాటల్లోనే .....

1.మీ సక్సెస్ లో మీ తల్లి అమ్మణ్ణమ్మ పాత్ర ఏంటి? - తేజస్వి, టీడీపీ ప్రొఫెషనల్ వింగ్ హెడ్

చంద్రబాబు నాయుడు:- మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మా తల్లి చదువుకోలేదు. కానీ నన్ను క్రమశిక్షణతో, ఒక స్ఫూర్తితో పెంచారు. మా తల్లి నన్ను పెంచే విషయంలో పడిన కష్టం చూశాను. నాడు మా అమ్మ కట్టెల పొయ్యితో వంట చేసి చాలా ఇబ్బందులు పడేది. స్కూలు దూరంగా ఉండటం కారణంగా నేను ఉదయం 6 గంటలకే ఇంటి నుంచి వెళ్లాల్సి ఉండేది. దీంతో నాకు ఆలోపే భోజనం కట్టి ఇవ్వాల్సి వచ్చేది. కట్టెల పొయ్యిలపై వంట చేసే విషయంలో మా అమ్మలా మహిళలకు కష్టాలు ఉండకూడదు అని ఆరోజే ఆలోచన చేశాను. పొగతో వంట చేయడం వల్ల మహిళల ఆరోగ్యం దెబ్బతినేది. మా తల్లి కష్టాలు చూసి "దీపం" పథకం తీసుకువచ్చాను. మా అమ్మ ఒక సాధారణ మహిళ....కానీ ఆమె కష్టం, ఆమె పెంపకమే నన్ను ఈ స్థాయికి తెచ్చింది. జీవితంలో నాకు మొదటి గురువు నా తల్లి.

2.మీరు అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా సాధికారత కోసం, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం కోసం ఎటువంటి ప్రణాళికలు అమలు చేస్తారు? -వెంకట నర్సకుమారి, విశాఖపట్నం నార్త్

చంద్రబాబు నాయుడు: నేటి మహిళలు పారిశ్రామికవేత్తలుగా కూడా రాణిస్తున్నారు. డ్వాక్రా ఉత్పత్తులను అమ్మడం ద్వారా సాధారణ మహిళలు వ్యాపారం చేయడం మొదలు పెట్టారు. స్థానిక ఉత్పత్తుల అమ్మకం మొదలు పెట్టిన డ్వాక్రా మహిళలు..నేడు ప్రపంచ స్థాయిలో ఎగుమతులు చేస్తున్నారు. మహిళలను ప్రోత్సహించాలని హైదరాబాద్ గాజులరామారంలో మహిళల కోసం నాడు ఇండస్ట్రియల్ టౌన్ షిప్ పెట్టాం. అది మంచి ఫలితాలను తెచ్చింది. భవిష్యత్ లో పారిశ్రామికవేత్తలుగా కావాలనుకున్న మహిళలకు ప్రోత్సాహం ఇస్తాం. 1995లో సెకండ్ జనరేషన్ రిఫార్మ్స్, ఐటీ విప్లవం వచ్చాయి. వీటిని నాడు అందిపుచ్చుకునేలా పాలనలో నిర్ణయాలు చేశాము. వాటి ఫలితాలు నేడు మనం చూస్తున్నాం. తెలుగుదేశం 1986లోనే మహిళలకు ఆస్తి హక్కు కల్పించింది. తిరుపతిలో మహిళా యూనివర్సిటీ పెట్టాం. స్థానిక సంస్థల పదవుల్లో, విద్యలో ఆడపిల్లలకు రిజర్వేషన్ లు తెచ్చింది టీడీపీ. నాడు తెచ్చిన 33 శాతం రిజర్వేషన్ వల్ల.... విద్యలో ఆడపిల్లలు మంచి అవకాశాలు పొందారు.మగవారికంటే...భర్తకంటే ఎక్కువ సంపాదిస్తున్నారు. తెలుగుదేశం పార్టీతో మహిళలది రక్త సంబంధం లాంటి అనుబంధం. ఏ పనిచేసినా నాకు ముందుగా గుర్తొచ్చేది మహిళలే. అందుకే ఏ పథకం చేపట్టినా మహిళ పేరుతోనే ఇచ్చాం. ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్ గా పెట్టాం. మహిళ ఆత్మగౌరవం కోసం....ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు కట్టాం. ఏజెన్సీ ఏరియాలో వాహనాలు వెళ్లలేవని...నాడు టూ వీలర్ అంబులెన్స్ లు తీసుకువచ్చాం. తద్వారా గిరిజన ప్రాంత గర్భిణీ స్త్రీలకు ఎంతో సహాయం అందేలా చూశాం.

3.తెలుగు సినిమా నటీనటుల్లో ఇష్టమైన జంట ఎవరు?- షేక్ ఉస్మాన్ జీ, జగ్గయ్య పేట.

చంద్రబాబు నాయుడు:- ఎన్టీఆర్, సావిత్రి జంట ఎంతో బాగుండేది. ఇద్దరూ పోటీ పడి నటించేవారు.

4. మీకు ఇష్టమైన నటీనటులు ఎవరు? -తేజస్వి

చంద్రబాబు నాయుడు:- చిన్నప్పుడు సినిమాలు బాగానే చూసే వాడిని.ఇప్పుడు బాగా సినిమాలు తగ్గించాను. నాడు ఎన్టీఆర్ సినిమాలు బాగా చూసేవాళ్లం. తర్వాత అక్కినేని నాగేశ్వరరావు సినిమాలు చూసేవాళ్లం. ఇప్పుడు ఇష్టమైన నటీనటులు అంటే చెప్పడం కష్టం.

5. నిత్యావసర వస్తువుల ధరలు, పన్నుల బాదుడు భారంగా మారాయి. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరలు ఎలా నియంత్రిస్తారు? మీ దగ్గర ఉన్న ఆలోచనలు ఏంటి? -విజయకుమారి గారు, రాజమండ్రి రూరల్

చంద్రబాబు నాయుడు:- రాష్ట్రంలో నిత్యావసర ధరలు, ఇతర పన్నుల బాదుడుపై రాష్ట్ర వ్యాప్తంగా "బాదుడే బాదుడు" కార్యక్రమం నిర్వహించాం. రూ.10 ఇచ్చి..రూ.90 రూపాయలు లాగేస్తున్న ప్రభుత్వం ఇది. విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారు. అవినీతి, అసమర్థత కారణంగా 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. విద్యుత్ పై ప్రణాళికతో పనిచేస్తే చార్జీలు పెంచాల్సిన పనిలేదు. పైగా తగ్గించే విధంగా నాడు ప్రణాళికలు రచించాం. చెత్త పై పన్నులు, మద్యం రేట్లు, ఇసుక బాదుడుతో ప్రజలపై భారం పడింది. దీన్ని ప్రభుత్వ నిర్ణయాల ద్వారా నియంత్రించవచ్చు. నాణ్యత లేని మద్యం తెచ్చి మహిళల మంగళ సూత్రాలు తెంచేస్తున్నారు. మద్యం రేట్లు పెంచింది వ్యక్తి గత ఆదాయం పెంచుకోవడం కోసమే. మద్యం అమ్మకాలను తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చిన ప్రభుత్వం...మహిళలకు తీవ్ర నష్టం చేస్తుంది. తెలుగుదేశం హయాంలో ధరలు పెరగలేదు. వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలకు ఇబ్బందులు లేకుండా చూశాం. ఇప్పుడు ధరల పెరుగదల వల్ల ఎక్కువ ఇబ్బందులు పడుతున్నది ఇంటిని నడిపే మహిళలే. సంక్షేమం అంటే జీవన ప్రమాణాలు పెరగాలి కానీ....తగ్గకూడదు. ఉత్తమ పాలసీల అమలుతో ధరల నియంత్రణ సాధ్యమే. అధికారంలోకి వచ్చిన తర్వాత చేసి చూపిస్తాం.

6.ఎన్టీఆర్ సుజల స్రవంతి అనే పథకం ఇప్పుడు తీసేశారు. మీరు వచ్చిన తర్వాత ఆ పథకం తిరిగి అందిస్తారా? - మానస, కళ్యాణదుర్గం

చంద్రబాబు నాయుడు: రాష్ట్ర ప్రజలకు సురక్షితమైన మంచి నీరు ఇవ్వాలని నాడు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం తెచ్చాం. మొదట కుప్పంలో రెండు రూపాయలకే 20 లీటర్ల మంచి నీరు ఇచ్చాం. రాష్ట్రం అంతా విస్తరించాలని ప్రభుత్వానికి ఈ కార్యక్రమాన్ని అప్పగించాం. అయితే దాన్ని నాశనం చేశారు. టీడీపీ వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి ఎన్టీఆర్ సుజల స్రవంతి పేరుతో సురక్షిత తాగు నీరు ఇస్తాం.

7. మహిళా సాధికారతలో భాగంగా విద్య, వైద్యంలో మీరు ఏం చేయబోతున్నారు? -తేజస్వి

చంద్రబాబు నాయుడు:- నాడు మహిళలకు వైద్య సౌకర్యాలు విస్తృతంగా అందుబాటులోకి తెచ్చాం. మహిళలకు మాస్టర్ హెల్త్ చెకప్ కార్యక్రమాలు చేపట్టాం. ఎన్టీఆర్ బేబీ కిట్స్, బాలామృతం, తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ వంటి కార్యక్రమాలు తీసుకువచ్చాం. దేశంలో తొలిసారి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టింది తెలుగుదేశం ప్రభుత్వం. జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ కడతాను అని చెప్పిన జగన్ ఎన్ని మెడికల్ కాలేజ్ లు కట్టాడు. కనీసం మెడికల్ కాలేజ్ గోడ కట్టలేని సీఎం....మెడికల్ కాలేజ్ లు కడతాడా? పుట్టిన బిడ్డ నుంచి చనిపోయే వ్యక్తి వరకు



అనేక కార్యక్రమాలు నాడు అమలు చేశాం. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఇంప్రూవ్ చేస్తాం.

8. మహిళలకు రక్షణ విషయంలో మీ దగ్గర ఎటువంటి ప్రణాళికలు ఉన్నాయి? -తేజస్వి

చంద్రబాబు నాయుడు: దాచేపల్లిలో బాలికపై ఒక ఘటన జరిగితే సిఎంగా నాడు తీవ్రంగా రియాక్ట్ అయ్యాను. దీంతో నిందితుడు భయంతో ఉరివేసుకుని చనిపోయాడు. ఇలాంటి చర్యల ద్వారా దుర్మార్గులను భయపెట్టి మహిళలపై హింస తగ్గించవచ్చు. నేడు రాష్ట్రంలో 8 గంటలకు ఒక మహిళ అత్యాచారానికి గురి అవుతుంది. రాష్ట్రంలో గంజాయి, లిక్కర్ పెరిగింది. దీంతో ఇది తీసుకున్న వాళ్లు విచక్షణ కోల్పోతున్నారు. సీఎం ఇంటి పక్కన ఒక అంధ బాలికను చంపేస్తే కూడా సీఎం స్పందించడు. సీఎం ఉండే తాడేపల్లిలో గ్యాంగ్ రేప్ జరిగింది. నిర్భయ నిధులు కూడా ఖర్చు పెట్టని ప్రభుత్వం ఈ ప్రభుత్వం. అత్యాచారం కేసుల్లో వైసీపీకి చెందిన 6 గురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు ఉన్నారు. ఇలా ఉంది పరిస్థితి. లేని దిశ చట్టాన్ని ఉన్నట్లు చెప్పే సీఎంను ఏమనాలి? లేని చట్టంపై మాటలు చెబితే ఎవరు భయపడతారు? మహిళ రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తాం.

9.మద్య నిషేధం, మద్యం పాలసీ విషయంలో మీ అభిప్రాయం ఏంటి?-జుబేదా, ప్రొణ్యం

చంద్రబాబు నాయుడు:- 'నేను మద్యపాన నిషేధం పెడతాను' అని జగన్ అంటే మహిళలు నమ్మి ఓట్లు వేశారు. మద్యపానం మాన్పిస్తా అని ధరలు పెంచాడు. ధరలు పెంచితే తాగుడు తగ్గిందా.... తగ్గలేదు. ప్రజల రక్తాన్ని తాగే జలగ ఈ జగన్. మద్యం షాపుల్లో వచ్చేది అంతా జగన్ వ్యక్తిగత ఆదాయంగా పోతుంది. అందుకే ఆన్ లైన్ పేమెంట్లు తీసుకోవడం లేదు. ప్రభుత్వం అమ్మే మద్యం. క్వాలిటీ లేని మద్యం. దీంతో ఆరోగ్యం దెబ్బతింటుంది. మద్యపాన నిషేధం చేయకపోతే ఓట్లు అడగను అని చెప్పిన సీఎం...ఇప్పుడు ఆ మద్యంపై అప్పులు కూడా చేశాడు. ఓటుకు 5 వేలు ఇచ్చి గెలవాలని చూస్తున్నాడు. తెలుగుదేశం పార్టీ మద్యం పాలసీలో అక్రమాలను సరిచేస్తుంది. లిక్కర్ రేట్లు ఈ స్థాయిలో ఉండటం మంచిది కాదు. లిక్కర్ అమ్మకాలను కంట్రోల్ లో పెడతాం. జగన్ మద్యంలో చేసిన అవినీతిని ప్రక్షాళన చేస్తాం.

10. మహిళా రిజర్వేషన్ పై మీ ఆలోచన ఏంటి? - శశికళ, అడ్వకేట్, అనంతపురం

చంద్రబాబు నాయుడు:- స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చిందే టీడీపీ. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలి అనేదే టీడీపీ విధానం. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లపై టీడీపీ పోరాడుతుంది. ఈ విషయంలో మద్దతు ఇస్తుంది.

11. చెత్త పన్ను పెద్ద సమస్యగా ఉంది. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత తొలగిస్తారా? -సౌభాగ్య, కందుకూరు

చంద్రబాబు నాయుడు: దేశంలో ఈ స్థాయిలో పన్నులు పెంచిన సిఎంను నేను ఇంతవరకు చూడలేదు. ఔరంగజేబు జుట్టుకు పన్ను వేశాడని మనం విన్నాం. దేశంలో చెత్తకు పన్ను వేసిన చెత్త సిఎంను మనం ఎక్కడా చూడలేదు. దీన్ని చాలా బలవంతంగా అమలు చేస్తున్నారు. ఎవరైనా చెత్తపన్ను పై ప్రశ్నిస్తే ఇంటి ముందు చెత్త వేసే చెత్త ముఖ్యమంత్రి జగన్. టీడీపీ అధికారం చేపట్టిన తొలి రోజునే చెత్త పన్ను తొలగిస్తాం. తొలి ఉత్తర్వులు దీనిపైనే ఇస్తాం. అప్పటి వరకు మహిళలు చైతన్యంతో చెత్త పన్ను కట్టకండి.

12. రాష్ట్రంలో ఉన్న ఒంటరి మహిళలకు మీ ప్రభుత్వం ఏం చేస్తుంది? - అక్కమ్మ, రాప్తాడు

చంద్రబాబు నాయుడు:- రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒంటరి మహిళలను ఆదుకోవాలని నాడు పింఛన్లు ఇచ్చాం. వయసుతో సంబంధం లేకుండా వారికి పింఛన్లు ఇచ్చాం. వాటిని ఈ ప్రభుత్వం తొలగించింది. ఒంటరి మహిళల కోసం ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాల అమలు అవసరం. దీనిపై నా వద్ద ప్రత్యేక ఆలోచనలు ఉన్నాయి.

IIIలో

చైతన్యరథం



# వాయల్పాడులో యువగళానికి అనూహ్య స్పందన

**యువనేత లోకేష్ ను కలిసిన మాలమహానాడు ప్రతినిధులు**

వాయల్పాడు శివార్లలో మాలమహానాడు ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. దళితులు నేటి సమాజంలో ఆర్థిక, సామాజిక రంగాల్లో పూర్తిగా వెనకబడి ఉన్నారు. దళితుల అభివృద్ధికి గతంలో ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక చేయూత అందించి మమ్మల్ని ఆదుకునేవారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించడమేగాక గతంలో మా సంక్షేమానికి అమలుచేసిన 27 పథకాలను రద్దుచేసింది. బెస్ట్ ఎవైలబుల్ స్కీమ్ రద్దుచేయడం వల్ల దళితుల పిల్లలు నాణ్యమైన విద్యకు దూరమవుతన్నారు. గతంలో అంబేద్కర్ విదేశీవిద్య పథకం ద్వారా వందలాది దళిత విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే అవకాశం ఉండేది. టిడిపి హయాంలో ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ ద్వారా వేలాది కుటుంబాలు భూమిని పొంది ఆర్థికంగా నిలదొక్కుకున్నాయి. గతంలో దళిత నిరుద్యోగులకు ఇన్నోవా వాహనాలు ఇచ్చి స్వయం ఉపాధి కల్పించారు. ఆ పథకాలన్నింటినీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి సాయం అందించిన పాపానపోలేదు. ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్ అమలుకు వైసిపి ప్రభుత్వం నిరాకరిస్తోంది. జిఓఎంఎస్ 77 ద్వారా విద్యాదీవెన, వసతిదీవెన తప్ప ఏ కోర్సులో ఉన్నత విద్య అభ్యసించినా ఉపకార వేతనాలు ఉండవని ప్రభుత్వం తెలిపింది. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను నాలుగేళ్లుగా ప్రకటించలేదు. ఇళ్లస్థలాల పేరుతో దళితులకు చెందిన 11వేల ఎకరాల భూములను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బలవంతంగా లాక్కుంది. నూతన పారిశ్రామిక విధానంలో దళితులకు ఎటువంటి రాయితీలు ఇవ్వలేదు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసి సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరించి మాకు న్యాయం చేయండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు మాయమాటలుచెప్పి ఓట్లువేయించుకొని అధికారంలోకి వచ్చాక వారిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఎస్సీ సంక్షేమ పథకాల రద్దు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మళ్లింపుతో దళితులకు తీరని అన్యాయం చేసిన దళితద్రోహి జగన్ రెడ్డి. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన దళితులపై జగన్ ఉక్కుపాదం మోపుతూ అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. వైసిపి పాలనలో దళిత మహిళలకు కూడా రక్షణలేకుండా పోయింది. పులివెందులలో దళితమహిళ నాగమ్మపై కిరాతకంగా అత్యాచారం చేసి హత్యచేస్తే చర్యలు లేవు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులకు న్యాయం చేస్తాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. దళితులపై వేధింపులకు పాల్పడిన వైసిపి నేతలను కఠినంగా శిక్షిస్తాం. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది.


**యువనేత లోకేష్‌ను కలిసిన వాల్మీకిపురం మండల మైనారిటీలు**

వాయల్పాడులో వాల్మీకిపురం మండల మైనారిటీ సోదరులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. వాల్మీకిపురం మండలంలో సుమారు 20వేలమంది మైనారిటీ కుటుంబాలు ఉన్నాం. మండల పరిధిలోని 8 మసీదులు, రెండు దర్గాలు, రెండు తాత్కాలిక ఈద్గాలు ఉన్నాయి. మా బిడ్డల వివాహాలు, ఫంక్షన్లు చేసుకునేందుకు షాదీ ఖానా లేదు. మండలంలో 80శాతం మైనారిటీలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాయల్పాడులో షాదీఖానా నిర్మించండి. ఖబరస్థాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణం, అప్రోచ్ రోడ్డుకు రూ.40 లక్షల నిధులు కావాలి. మండలంలోని మసీదులు, క్వాజాపూర్ మస్తాన్ వలి మరియు ఇబ్రహీంషా ఖాద్రీ దర్గా అభివృద్ధికి రూ.1.5కోట్లు అవసరం. మైనారిటీ పిల్లల సాంకేతిక విద్యాభ్యాసానికి వాయల్పాడులో మైనారిటీ బాయ్స్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మించండి. ముస్లిం బాలికల కోసం మైనారిటీ జూనియర్ కళాశాల క్యాంపస్ లో మైనారిటీ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయండి. వాయల్పాడు ప్రజల సౌకర్యార్థం వాయల్పాడు రైల్వేస్టేషన్ లో ఎక్స్ ప్రెస్ రైళ్ల స్టాపేజికి చర్యలు తీసుకోండి. మండలంలోని ముస్లింల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు వాయల్పాడులో రోడ్డుపక్కన 6ఎకరాల డికెటి భూమిని కేటాయించాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

ఉమ్మడి రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం కోసం మొట్టమొదటిసారిగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన చరిత్ర తెలుగుదేశం పార్టీది. టిడిపి అధికారంలో ఉన్నపుడు మైనారిటీల కోసం దుల్హాన్, రంజాన్ తోఫా తదితర పథకాలను అమలుచేశాం. ముస్లింసోదరుల మక్కా యాత్రకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లింల సంక్షేమం కోసం గత టిడిపి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ రద్దుచేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10మంది మైనారిటీ సోదరులు హత్యకు గురికాగా, 36మందిపై దాడులు జరిగాయి. పుంగనూరులో 12మంది మైనారిటీ విద్యార్థులపై మంత్రి పెద్దిరెడ్డి తప్పుడు కేసులు బనాయించారు. పలమనేరులో చదువుల తల్లి మిస్బాను వైసిపినేత సునీత అన్యాయంగా పొట్టనబెట్టుకున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ముస్లిం సోదరుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రన్నను ముఖ్యమంత్రి చేసేందుకు సహకరించండి.





# నా తల్లి కష్టమే నాకు స్ఫూర్తి



(II తరువాయి)

13. డ్వాక్రా మహిళల సేవింగ్స్  సొమ్మును వారికి ఉన్న అప్పు కట్టే వరకు వాడుకోకుండా ఇబ్బందులు పెడుతున్నారు. దీనిపై మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తారు. -తేజస్వి

చంద్రబాబు నాయుడు:- డ్వాక్రా సంఘాల్లో98 లక్షల మంది ఉండటం చాలా గొప్ప విషయం. ఇది చాలా శక్తి వంతమైన ఆర్గనైజేషన్.  డ్వాక్రా సంఘం డబ్బులు డ్రా చేసుకోవడంలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తాం. టీడీపీ అధికారం కోల్పోవడం వల్ల రాష్ట్రం, ప్రజలు  నష్టపోయారు. ఇవన్నీ సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది.

14. రాష్ట్రంలో పెన్షన్ లు నిలిపివేస్తున్నారు. దీనిపై మీరు వచ్చాక ఏం చేస్తారు? -నర్రా కాంత్రి, రిటైర్డ్ టీచర్.

చంద్రబాబు నాయుడు:- ఈ ప్రభుత్వంలో రాజకీయ కారణాలతో సంక్షేమ పథకాలు తొలగిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజకీయ అర్హతలు కాకుండా...నిజమైన అర్హతలు చూసి పథకాలు ఇస్తాం. మహిళలకు తొలగించిన పథకాలు తిరిగి పునరుద్ధరిస్తాం.

15. మీరు సిఎంగా ఉన్నప్పుడు కరెంట్ చార్జీలు పెరగలేదు. కానీ ఇప్పుడు కరెంట్ చార్జీలు భారంగా మారాయి. మీరు వచ్చాక మళ్లీ తగ్గిస్తారా? -కొమర కమల, శ్రీకాకుళం.

చంద్రబాబు నాయుడు:- వైసీపీ పాలకుల అవినీతి, అసమర్థత కారణంగా వ్యవస్థలు  విధ్వంసం అయ్యాయి. ప్రభుత్వం 7 సార్లు కరెంటు చార్జీలు పెంచింది. మళ్లీ ఏప్రిల్ నుంచి కరెంట్ చార్జీలు పెంచుతున్నారు. కరెంట్ చార్జీలు తగ్గాలి అంటే సమర్థవంతమైన పాలన ఇచ్చే టీడీపీకే సాధ్యం. అధికారంలోకి వచ్చిన తర్వాత చేసి చూపిస్తాం.

16. నాడు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన పసుపు కుంకుమ పథకం పై విమర్శలు చేశారు. దీన్ని ఎలా చూస్తారు? - తేజస్వి

చంద్రబాబు నాయుడు:  నేను ఎన్నికల కోసం నాడు డ్వాక్రా సంఘాలు పెట్టానా?వారికి ఆర్థిక సాయం చేసింది ఎన్నికల్లో లబ్ధి కోసమా? ఇదంతా తప్పుడు ప్రచారం. డ్వాక్రా సంఘాలకు పసుపు కుంకుమ ఇస్తే దాన్ని తప్పు పట్టారు. సొంత డబ్బులు ఇస్తున్నాడా అని నాడు విమర్శలు చేశారు. ఏ సీఎం అయినా జేబులో నుంచి పథకాలకు డబ్బులు ఇస్తాడా? నాడు 200 ఉండే పెన్షన్ 5 ఏళ్లలో 2000 చేశాం. డ్వాక్రా సంఘాల మహిళలను  నా సోదరీమణులుగా నేను భావిస్తాను.

17. గత ప్రభుత్వ హయాంలో ఫీజు రీయింబర్స్ మెంట్ సరిగా అందించింది...ఇప్పుడు సరిగా అందక ఇబ్బందులు పడుతున్నాం. మీరు వచ్చిన తరువాత ఈ సమస్యను పరిష్కరిస్తారా? - భద్రున్నీసా, గుంటూరు

చంద్రబాబు నాయుడు:- నాకు ఉన్న సమాచారం ప్రకారం రూ. 700 కోట్లు ఫీజు రీయింబర్స్ మెంట్ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చదువు పూర్తి అయిన వారికి ఫీజు చెల్లించకపోవడం వల్ల సర్టిఫికెట్లు పొందడం లేదు. నాడు ఫీజు రీయింబర్స్ మెంట్ ఆటోమేటిక్ గా ఇచ్చేవాళ్లం. ఇప్పుడు ఆ వ్యవస్థను నాశనం చేశారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సకాలంలో ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపులు జరిగేలా చూస్తాం.

18. మీ సతీమణి నారా భువనేశ్వరికి ఏదైనా గిఫ్ట్ ఇచ్చారా.? - తేజస్వి

చంద్రబాబు నాయుడు:- నేను రాజకీయాల్లో ఉన్నాను....కుటుంబం రాజకీయ ఆదాయంతో కాకుండా సొంతంగా నడవాలి అని నాడు హెరిటేజ్ పెట్టాను. దీన్ని నా సతీమణి భువనేశ్వరి బాగా నిర్వహిస్తున్నారు. నేను మాట్లాడే మహిళా సాధికారత అనేది మా ఇంట్లో చేసి చూపించాం. ఆమె వల్లనే నేను రాజకీయాల్లో నిరంతరం పని చేయగలుగుతున్నాను. ఆమె నాకు లభించిన పెద్ద బహుమానం. ఇంకా ఆమెకు నేను ఏం గిఫ్ట్ ఇస్తాను?

రాష్ట్రంలో అందరి భవిష్యత్తు బాగుండాలి అంటే మళ్లీ తెలుగుదేశం రావాలి. ఈ విషయంలో మహిళలు ఆలోచించాలి. తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలి అని కోరుతున్నాను.

# అమ్మ లేనిదే జన్మ లేదు

(మొదటిపేజి తరువాయి)

జగన్ పాలనలో మహిళలకు గౌరవం, రక్షణ, భరోసా లేదన్నారు. గంజాయి మత్తులో మృగాళ్ళు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు రమ్యా అనే దళిత యువతిని చంపేస్తే వెంటనే స్పందించి పోరాడింది లోకేష్ మాత్రమేనని చెప్పారు. రమ్యా కుటుంబానికి న్యాయం చేయాలని పోరాడితే లోకేష్పై ప్రభుత్వం కేసు బనాయించిందన్నారు.

**ముఖాముఖీ సందర్భంగా పలువురు మహిళలు అడిగిన ప్రశ్నలకు లోకేష్ సమాధానం చెప్పారు.**

**ధరణి:** విద్యా రంగంలో ఇంకా మహిళలు వెనకబడి ఉన్నారు. ఇంకా ఎక్కువ మంది మహిళలు చదువుకోవడానికి ఎటువంటి అవకాశాలు కల్పిస్తారు.

**లోకేష్ :** ఎక్కువ మంది మహిళలు చదువు కోవడానికి, డ్రాప్ అవుట్స్ లేకుండా చెయ్యడానికి టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తాం. ప్రత్యేక కళాశాలలు, ఉన్నత విద్యకు సహాయం, విదేశీ విద్యకు సహాయం అందిస్తాం.

**సావిత్రి:** భద్రత విషయంలో కానీ, జీతాల విషయంలో కానీ మహిళలకు సమాన హక్కులు లేవు.

**లోకేష్ :** సమాన వేతనం కోసం అనేక చర్యలు గతంలో తీసుకున్నాం. అనేక పరిశ్రమలు తీసుకొచ్చినప్పుడు మహిళలకు ప్రత్యేకంగా ఉద్యోగాలు కల్పించడం తో పాటు మంచి జీతాలు ఇవ్వాలని మేము కంపెనీలను కోరేవాళ్ళం.

**ఉష:** ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న సంఘమిత్ర లను వైసిపి ప్రభుత్వం తొలగించారు.

**లోకేష్ :** ఎన్నికల ముందు కులం, మతం చూడము అన్నారు. ఇప్పుడు ఉపాధి హామీలో ఫీల్డ్ అసిస్టెంట్ల దగ్గర నుండి సంఘమిత్ర ల వరకూ అడ్డగోలుగా తొలగిస్తున్నారు. ఆఖరికి డ్వాక్రా మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు కూడా జగన్ ప్రభుత్వం కొట్టేసింది.

**శోభారాణి:** గత ప్రభుత్వం ఇంటి పట్టా ఇచ్చింది. చిన్న ఇల్లు కట్టుకున్నాను. ఒన్ టైం సెటిల్మెంట్ లో 10 వేలు కట్టాను. స్థానిక వైసిపి నాయకులు నా ఇళ్లు కబ్జా చేశారు.

**లోకేష్ :** నీతరపున నేను పోరాడతా. వన్ టైం సెటిల్మెంట్ ఒక పెద్ద మోసం. 10 వేలు కట్టించుకొని ఇచ్చిన ధ్రువ పత్రం తీసుకొని రుణం కోసం బ్యాంక్ కు వెళ్తే బయటకి పొమ్మని తిడుతున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ ఇంటి స్థలం మీకు ఇప్పిస్తా.

**కుసుమ కుమారి:** మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకురాగలరా?

**లోకేష్ :** మహిళల్ని మోసం చేసింది జగన్. దిశ చట్టం లేకుండానే జగన్ హడావిడి చేశారు. 900 మహిళల పై అత్యాచారాలు జరిగితే 21 రోజుల్లో ఒక్కరికీ న్యాయం జరగలేదు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నారు జగన్, మోసం చేసి ఇప్పుడు ఏకంగా జే బ్రాండ్ లిక్కర్ తయారు చేసి అమ్ముతున్నారు. తాగుబోతుల్ని తాకట్టు పెట్టి 25 వేల కోట్లు అప్పు తెచ్చాడు జగన్. అమ్మ ఒడి ఎంత మంది పిల్లలు ఉన్నా ఇస్తా అన్న జగన్ మోసం చేశారు. 45 ఏళ్లకు బీసీ, ఎస్టీ, ఎస్సీ మహిళలకు పెన్షన్ ఇస్తా అని మోసం చేశాడు జగన్.

**నాగవేణి:** ఇళ్ళ స్థలం అడిగినందుకు వైసిపి నాయకులు కేసు పెట్టించారు.

**లోకేష్ :** వైసిపి కేసులకు బయపడొద్దు. అక్రమ కేసులు పెట్టిన అధికారులపై టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జ్యూడిషియల్ ఎంక్వైరీ వేస్తాం చర్యలు తీసుకుంటాం.

**లక్ష్మి కాంతమ్మ:** విదేశీ విద్య పథకం రద్దు అయ్యింది. మీ ప్రభుత్వం వస్తే ఇస్తారా?

**లోకేష్ :** టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే విదేశీ విద్య పథకాన్ని అమలు చేస్తాం. గతంలో నేరుగా కాలేజీలకు ఫీజు రీయింబర్స్మెంట్ చేసే వాళ్ళం. జగన్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఆపేసి విద్యా దీవెన, వసతి దీవెన పెట్టి మోసం చేశారు. ప్రతి ఏడాది 32 వేల నుండి 38 వేల ఫీజు ఉంటే తల్లి ఖాతాలో 10 వేలు వేసి చేతులు దులుపుకున్నారు. ఈ ఏడాది ఆ 10 వేలు కూడా ఇవ్వలేదు. విద్యా దీవెన, వసతి దీవెన వలన ఒక్కో కుటుంబంపై నాలుగేళ్లలో లక్ష రూపాయిల భారం పడుతుంది. వాలంటీర్లు వచ్చి టిడిపి వస్తే సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేస్తారు అని దుష్ప్రచారం చేస్తున్నారు. హామీ ఇవ్వని సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు చేసింది చంద్రబాబు. అన్న క్యాంటీన్, విదేశీ విద్య, పండుగ కానుకలు, చంద్రన్న భీమా, పెళ్లి కానుకలు ఇచ్చింది చంద్రబాబు. రూ.200 పెన్షన్ రూ. 1800 పెంచి రూ.2000 చేసింది చంద్రబాబు. జగన్ వచ్చిన తరువాత అనేక సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారు. పండుగ కానుకలు, పెళ్లి కానుకలు, విదేశీ విద్య, అన్న క్యాంటీన్, 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసింది జగన్. రూ.250 చప్పున రూ.750 పెన్షన్ పెంచడానికి జగన్ కి నాలుగేళ్లు పట్టింది. కరెంట్ ఛార్జీలు 7 సార్లు పెంచాడు, 8వ సారి పెంచబోతున్నాడు. ఆర్టిసి ఛార్జీలు 3 సార్లు పెంచాడు. పెట్రోల్, డీజిల్ ధరల్లో జగన్ దేశంలోనే నంబర్ 1. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటాయి. సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసిన చరిత్ర జగన్ కి మాత్రమే ఉంది. 10 రూపాయిల కుడి చేత్తో ఇచ్చి 100 రూపాయిలు ఎడమ చేత్తో కొట్టేస్తున్నారు జగన్. ఇచ్చే పది రూపాయిలపై జగన్ బొమ్మ ఉంటుంది. కొట్టేసే 100 రూపాయిలపై జగన్ బొమ్మ ఉండదు.

# పిహెచ్‌సిలలో మా సేవల్ని వినియోగించుకోండి

**నారా లోకేష్‌కు ఫిజియోథెరపిస్టుల విజ్ఞప్తి**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తమ సేవలను వినియోగించుకోవాలని ఫిజియోథెరపిస్ట్ లు విజ్ఞప్తి చేశారు. ఏపిలో రాష్ట్రవ్యాప్తంగా 7వేలమంది ఫిజియోథెరపిస్ట్ లు ప్రాక్టీసు చేస్తున్నప్పటికి ప్రభుత్వ సేవలలో కేవలం 7గురు మాత్రమే పని చేస్తున్నారని చెప్పారు. ది ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపీస్ట్స్ ప్రతినిధులు బుధవారం యువగళం పాదయాత్రలో వున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను పీలేరు నియోజకవర్గం చింతపర్తి విడిది కేంద్రం వద్ద కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వచ్చే నాలుగేళ్లలో దాదాపు 9వేలమంది విద్యార్థులు ఫిజియోథెరపీ కోర్సు పూర్తి చేసుకుంటారని వారు లోకేష్ కు వివరించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిజియోథెరపిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు అవగాన వుందని చెప్పారు. త్వరలోనే ఫిజియోథెరపిస్ట్లతో ప్రత్యేకంగా సమావేశం కాగలనని తెలిపారు. ఫిజియోథెరపిస్ట్ సేవలను వినియోగించుకునే విషయంపై సమగ్రంగా చర్చించి ఒక ప్రణాళిక రూపొందించగలమని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# మీ సాయం మరువలేమయ్యా..

**లోకేష్‌కు థాంక్స్ చెప్పిన వైసీపీ నేత కుటుంబం**

కులం షూడం, మతం షూడం, ప్రాంతం షూడం అంటూ ఉపన్యాసాలు ఊదరగొడతారు. కులం చూసుకుని పదవులు, మతం చూసుకుని సహాయాలు, ప్రాంతాల పేరుతో విద్వేషాలు చిమ్మే జగన్ రెడ్డి కోసం వైసీపీ నేత ప్రమాదం బారినపడ్డాడు. ప్రాణాపాయస్థితిలో మంచం పట్టాడు. అప్పుడు కులం,మతం,ప్రాంతం, పార్టీలు చూడకుండా సాయం అందించింది చంద్రబాబు ప్రభుత్వం. కష్టంలో ఉన్నది వైసీపీ నేత, సాయం చేయాల్సింది వైసీపీ అనుకోలేదు టిడిపి. టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు చంద్రబాబు ప్రభుత్వం 30 లక్షలు అందించి అశోక్ ప్రాణాలు నిలబెట్టింది. తమ కుటుంబసభ్యుడి ప్రాణాలు కాపాడిన తెలుగుదేశానికి కృతజ్ఞతలు తెలియజేసింది ఆ కుటుంబం. పీలేరు నియోజకవర్గం చింతలవారిపల్లి మాజీ సర్పంచ్ అశోక్ వైసీపీ నేత. జగన్ పాదయాత్ర సందర్భంగా బ్యానర్లు తెస్తూ ప్రమాదానికి గురయ్యాడు. వైసీపీ పట్టించుకోలేదు. మంచానికే పరిమితమై 2 నెలలపాటు మృత్యువుతో పోరాడాడు. అశోక్ కుటుంబసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని సహాయం కోరారు. ఆయన చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి 30 లక్షలు సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించారు. వైద్యంతో అశోక్ ప్రాణాలు నిలిచాయి. పీలేరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర చేస్తూ చింతపర్తి విడిది కేంద్రంలో ఉన్న నారా లోకేష్ని అశోక్ కుటుంబ సభ్యులు కలిసి చంద్రబాబుకి, తెలుగుదేశం పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# దటీజ్ అమరావతి ... !

(మొదటిపేజి తరువాయి)

అమరావతిలో. నాలుగేళ్లుగా ఒక్క ఇటుకా పేర్చని, తట్ట మట్టి సైతం వేయని అమరావతిలో భూములకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన ధర. రాజధాని అమరావతి ప్రాంతంలో కొన్ని భూములను రాష్ట్ర ప్రభుత్వం విక్రయించాలని నిర్ణయించింది. ఈ ఆక్షన్ పద్ధతిలో కొన్ని భూములు విక్రయించేందుకు ధర నిర్ణయించాల్సిందిగా అధికార యంత్రాంగానికి సూచించింది. అమరావతి పరిధిలోని నవులూరు వద్ద పది ఎకరాల భూమికి ఎకరం రూ.5,94,50,000 లు. సీడ్ యాక్సెస్ రోడ్డుపై పిచ్చుకల పాలెం వద్ద భూమికి ఎకరా రూ.5,41,04,400 లుగా అధికారులు నిర్ణయించి ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వం ఆ ధరలకు ఆమోదం తెలిపిన వెంటనే ఈ ఆక్షన్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. రాజధాని అమరావతి ప్రాంతంలో భూములను ఇతర అవసరాలకు విక్రయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వున్నదా? లేదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అమరావతి రైతులు గతంలోనూ ఇందుకు అభ్యంతరాలు వ్యక్తం చేసి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తాజా పరిణామంతో అమరావతి రైతుల స్పందన ఏవిధంగా వున్నప్పటికీ, ప్రభుత్వ వైఖరి ఆశ్చర్యం గొలుపుతుంది. రాజధాని అమరావతిలో టిడిపి హయాంలో అసలు పనులేమీ జరగలేదని వైసీపీ నేతలు బుకాయించారు. అమరావతిపై విషం చిమ్మి నిర్వీర్యం చేశారు. అమరావతి పరిరక్షణ కోసం గత మూడు సంవత్సరాలకు పైగా రైతులు, మహిళలు ఉద్యమం కొనసాగిస్తున్నారు. టిడిపి హయాంలో నిర్మించిన నిర్మాణాలన్నీ కొన్ని చోట్ల శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ స్థితిలోనూ అమరావతిలో భూముల విలువ సగటున ఎకరానికి అయిదున్నర కోట్లకు పైగా ధర పలుకుటుందంటే సామాన్యమైన విషయం కాదు. అదే అమరావతిలో పూర్తి స్థాయి అభివృద్ధి జరిగి వుంటే కనీసం అంతకు మూడు లేదా నాలుగు రేట్లు ధరలభిస్తుంది అనటంలో సందేహం లేదు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో భూ సమీకరణ ద్వారా దాదాపు 34 వేల ఎకరాలను సమీకరించారు. ఆ మొత్తంలో దాదాపు 10వేల ఎకరాలను ప్రభుత్వ అవసరాల నిమిత్తం అందుబాటులో వుంచారు. ప్రభుత్వ ఖజానాపై ఏమాత్రం భారం పడకుండా ఆ భూములు విక్రయించగా వచ్చిన డబ్బుతో రాజధాని ప్రాంతాన్ని పూర్తిగా అభివృద్ధి చేయవచ్చు అనేది అప్పట్లో చంద్రబాబు యోచన. ఆ భూముల విలువ ప్రాథమికంగా, అప్పటి పరిస్థితుల ప్రాతిపదికగా దాదాపు లక్ష కోట్లు వుండగలదని అంచనా వేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అమరావతిని స్వయం సమృద్ధం గా తీర్చిదిద్దారు. ఈలోగా ప్రభుత్వం మారటంతో ఆ ప్రయత్నాలన్నీ వృధా అయ్యాయి. ఒకవేళ చంద్రబాబు కల సాకారం అయి వుంటే అమరావతి ఇప్పటికే విశ్వనగరంగా లక్ష కోట్లకు పైగా స్వీయసంపదతో ప్రపంచపటంలో నిలిచి వుండేది.

చైతన్యరథం

# మీ అంతు తేలుస్తాం

## తిరుపతి ఎస్పీ, కలెక్టర్లకు వర్ల రామయ్య హెచ్చరిక

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిఎన్నిక ఒక ప్రహసనంగా మారుతోందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏదోరకంగా గెలవాలన్న దురుద్దేశంతోనే జగన్ తనమార్క్ రాజకీయాల్లో భాగమైన దొంగఓట్ల చేర్పులకు సిద్ధమయ్యాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్లరామయ్య తెలిపారు . మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "పట్టభద్రులుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే కనీస డిగ్రీచదివి ఉండాలనీ. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇంటర్, పదోతరగతి చదివినవారుకూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓ ట్లు వేసేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. తిరుపతిలో ఉన్న వైసీఎ కార్యాలయం చిరునామాతో, భూమ కరుణాకర్ రెడ్డి, అతని అనుచరులు 38బోగస్ ఓట్లను నమోదు చేయించారని. ఇంత జరుగు తుంటే తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీలు నిద్రపోతున్నారా అన్ని ప్రశ్నించారు. తిరుపతిలో టీడీపీ నేత నిమ్మలరామానాయుడు, వైసీపీప్రభుత్వ దొంగ ఓట్ల నమోదుపై ఫిర్యాదుచేయడానికి వెళ్తే, ఫిర్యాదు తీసుకుంటారటగానీ.. దానికి సంబంధించిన అక్ నాలెడ్జ్ మెంట్ ఇవ్వరటా! ఇదేం విడ్డూరమని ఎద్దేవా చేశారు. పోలీస్ యంత్రాంగం, రెవెన్యూ ఇతరశాఖల సిబ్బంది, వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి, స్థానికఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, అతనికుమారుడు అందరూ కుమ్మక్కై భారీకుట్రతో దొంగఓట్ల నమోదుకు తెరలేపారని విమర్శించారు.పోలీస్ యంత్రాంగం, రెవెన్యూ యంత్రాంగం, వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి, తిరుపతిజిల్లా వైసీపీనేత లు అందరూ కలిసే ఈ విధంగా దొంగఓట్ల తంతులో భాగస్వాములు అయ్యారన్నారు. అనర్హుల్ని అర్హులుగా ధృవీకరిస్తూ, సంతకాలుచేసిన ఎలక్ట్రికల్ ఏఈ, తహసీల్దార్లు అందరూకోర్టు బోనులో నిలబడాల్సిందే నని ఆయన అన్నారు. తిరుపతిలో జరుగుతున్న దొంగఓట్ల చేర్పులన్నీ ప్రభుత్వకుట్రలో భాగంగా జరుగుతున్నవేనని. వైసీపీకార్యాలయ చిరునామాతో 38బోగస్ ఓట్లు నమోదైతే సమాధానం చెప్పాల్సిన బాధ్యత తిరుపతిఎస్పీకి, జిల్లా కలెక్టర్ కు లేదా అనీ ప్రశ్నించారు. ఐపీసీ సెక్షన్లు 177, 181, 196, 198, ఫోర్జరీ సెక్షన్ 463, 464, తప్పుడుపత్రాలతయారీకి సంబంధించిన సెక్షన్ ప్రకారం ఇన్నినేరాలు చేస్తే పోలీసులకు పట్టదా? తిరుపతి ఎస్పీ చర్యలు తీసుకోరా?



వాట్సాప్ లో ఫిర్యాదుచేసినా తిరుపతి ఎస్పీ ఎందుకు చర్యలుతీసుకోలేదని ప్రశ్నిస్తున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతిలో నమోదైన దొంగఓట్ల వివరాలను డోర్ నెంబర్లతో సహా ఇచ్చినా ఆయన స్పందించరా? ఒక్కఇంట్లోనే 48 మంది డిగ్రీ చదివినవారు ఉంటారా? తిరుపతి ఎస్పీ, కలెక్టర్ల పక్కనే ఇంత జరుగుతుంటే, చర్యలు తీసుకోకుండా ఇద్దరూ నీతులుచెబుతున్నారనీ అన్నారు. ఐపీఎస్, ఐఏ ఎస్ లుగా ఉన్నవారికి ఏచట్టం, ఏసెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోవాలో కూడా టీడీపీనేతలే చె ప్పాలా? అని హేళన చేశారు. 48ఓట్లు నమోదైన ఇంటి అడ్రస్ చిరునామాలో ఉన్నఒక మహిళతో తానే ఫోన్లో మా ట్లాడితే, ఆమె తాను 7వతరగతి మాత్రమే చదివాను అనిచెప్పిందన్నారు.%జ%ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీపెద్దలు నమోదుచేయించే దొంగఓట్లపై చర్యలు తీసుకునే చిత్తశుద్ధి తిరుపతిఎస్పీ, కలెక్టర్, డీజీపీ, చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర సీఈవోకి ఉందా? అన్ని ప్రశ్నించారు. తిరుపతిలోని 7-18 ఇంటి డోర్ నెంబర్లో 23మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారునీ, కానీ ఆ విషయం ఇంటి యజమానురాలికి తెలియదన్నారు. బూత్ నెంబర్ 231, వార్డ్ నెంబర్ 27లో నమోదైన దొంగఓట్ల సంగతే మిటి? 4-4-974 నెహ్రూనగర్ లో నమోదైన ఓట్లబాగోతం ఏమిటీ? ఇలాంటి వింతలపై తిరుపతిఎస్పీ, తిరుపతి కలెక్టర్, డీజీపీ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్, ముఖ్యమంత్రి నిజంగా సిగ్గుపడాలనీ అన్నారు. దొంగఓట్ల నమోదుకోసం ఫోర్జరీ డాక్యుమెంట్లు, ఫోర్జరీ సంతకాలు కూడా పెట్టారన్నారు. దొంగస్టాంప్ లతో, తతంగం నడిపారు. ఇంతజరిగితే ప్రభుత్వాధికారులకు చీమకుట్టినట్టు కూడాలేనీ విమర్శించారు. తిరుపతి నగరంలోనే 7వేలకు పైగా దొంగఓట్లు నమోదైతే, పోలీసులు ఆ దొంగ ల్ని పట్టుకోరా? టీడీపీనేతలు దొంగల్నిపట్టుకొని అప్పగిస్తే వారిని వదిలేస్తారా? అన్నారు. తిరుపతి ఎస్పీ, కలెక్టర్ అంటే భయముంటే, వైసీపీనేతలు పవిత్రస్థలంలో తప్పుడుపనులు చేస్తారా? ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుకోసం జగన్మోహన్ రెడ్డి, అతని ప్రభుత్వం ఎన్నుకున్న తప్పుడు మార్గాలపై కేంద్రఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేస్తాం. అవసరమైతే సుప్రీంకోర్టు తలుపుకూడా తడతామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుకోసం వైసీపీప్రభుత్వం, అధికారపార్టీనేతలు ఎంచుకున్న తప్పుడు మార్గాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదుచేస్తామని, ఆయన చర్యలుతీసుకోకుంటే, కేంద్ర ఎన్నికలసంఘం తలుపు తట్టడానికి కూడా తాము సిద్ధమేనన్నారు. జగన్ ప్రభుత్వ దొంగఓట్ల బాగోతాన్ని అవసరమైతే సుప్రీంకోర్టు వరకు కూడా తీసుకెళతామని స్పష్టం చేసారు. ఈ సిగ్గులేని ప్రభుత్వ వ్యవ హారశైలిని, జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో అనుసరించే ఇలాంటి దిక్కుమాలిన బాగోతాల్ని దేశ మంతా తెలియచేస్తామన్నారు. 7వ తరగతి, 10వతరగతి చదివినవారిని పట్టభద్రలుగా నమోదు చేయడం, ఆ విధమైన ఓట్లతో గెలవాలనుకోవడం మీకు, మీ ప్రభుత్వా నికి సమ్మతమా ముఖ్యమంత్రిగారు? అని ఆయన జగన్ ను ప్రశ్నించారు దొంగదారిన, దొడ్డిదారిన గెలిచే ఎన్నికలు కూడా ఒక ఎన్నికలేనా? అలా గెలిచే గెలుపు ఒక గెలుపేనా అన్నారు. ఈ ప్రక్రియపై ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, రాష్ట్ర ఎన్నికల కమి షనర్ ఏంచర్యలు తీసుకుంటారో చూస్తామన్నారు. తక్షణమే వారు తిరుపతిలో నమోదైన దొంగఓట్లపై దర్యాప్తుకుఆదేశించాల నీ, అలానే దొంగఓట్లు వేయడానికి ఎవరూరావద్దని, వస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రకటనచేయాలని అన్నారు.దొంగఓట్ల నమోదులో అధికారపార్టీనేతలతో కలిసి కుట్రలో భాగస్వాములైన అధికారులపై కూడా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికలకమిషనర్ వెంటనే చర్య తీసుకోవాలనీ కోరారు. దొంగఓట్ల నమోదు అనేది కేవలం తిరుపతికే పరిమితం కాలేదు. నెల్లూరు, కర్నూల్లో కూడా జరిగినట్టు తమదృష్టికి వచ్చిందని. వాటికి సంబంధించిన వివరాల్నికూడా తాము ఎన్నికలకమిషనర్ ముందు పెడతామన్నారు. ఆయన స్పందించకపోతే ఢిల్లీవెళ్లి, కేంద్ర ఎన్ని కల సంఘానికి ఫిర్యాదుచేస్తాం. ఏపీ ఎన్నికలసంఘం ఈ వ్యవహారంపై స్పందించకపోతే ఎంతదూరం వెళ్లడానికైనా తమపార్టీ సిద్ధం" అని రామయ్య తేల్చిచెప్పారు.

---

# మహిళా ద్రోహి జగన్

## పథకాల మాటున మహిళలకు టోకరా - మాజీ మంత్రి పరిటాల సునీత



దశాబ్దాల అణిచివేతపై అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్న మహిళా దినోత్సవ మూలాలు జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన, ఉదాసీన వైఖరితో కనుమరుగవుతున్నాయనీ మాజీ మంత్రి పరిటాల సునీత ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ నాలుగేళ్లలో మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, మహిళా భద్రతను గాలికొదిలేసిన ముఖ్యమంత్రి జగన్ కు మహిళల గురించి మాట్లాడే నైతిక అర్హత ఎక్కడిదనీ ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చేసిన జగన్ కు మహిళల పేరు ఉచ్ఛరించే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. సీఎం నివసించే తాడేపల్లిలో వరుస అత్యాచారాలు జరుగుతున్నా, గంజాయి యథేచ్ఛగా లభిస్తున్నా తనకేం పట్టనట్టు వ్యవహరించడం మహిళా రక్షణపై జగన్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనం కాదా అని అన్నారు. మహిళలపై నేరాలు దేశంలో 3వ వంతు మన ఏపీలోనే జరగడం ప్రభుత్వ శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనం అన్నారు. దిశా చట్టం, దిశా యాప్, దిశా పోలీస్ స్టేషన్ల అంటూ ప్రచారార్భాటం చేస్తున్న ముఖ్యమంత్రి ఆచరణలో ఒక్క ఆడబిడ్డను కూడా కిరాతకుల నుంచి కాపాడలేదని అన్నారు.

మహిళా సంక్షేమానికి చంద్రబాబు లక్ష కోట్లకు పైగా ఖర్చు చేస్తే, జగన్ గృహ నిర్మాణం పేరుతో మహిళల నుంచి లక్ష కోట్లు దోచేస్తున్నాడనీ ఆరోపించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు చంద్రబాబు స్థాపించిన డ్వాక్రా సంఘాలను జగన్ తన అసమర్థతతో ప్రశ్నార్థకం చేశాడని పేర్కొన్నారు. అభయహస్తం నిధులను కొల్లగొట్టాడు. ఆసరా పేరుతో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని టోకరా వేశాడనీ విమర్శించారు. చేయూత, కాపు నేస్తం, అమ్మఒడి అంటూ ఆర్భాటపు ప్రచారానికే పరిమితమయ్యాడన్నారు. నాసిరకం మద్యంతో మహిళల మాంగల్యాలు మంటగలిపిన జగన్ రెడ్డి ముఠాకు మహిళల గురించి మాట్లాడే నైతికహక్కు లేదని, నాలుగేళ్లుగా పెళ్లికానుకలకు ఎగనామం పెట్టారని అన్నారు. నిత్యావసర ధరలు పెంపు, పన్నుల మోతతో మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం వేశారన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ఆస్తిహక్కు చట్టానికి తూట్లు పొడిచిన జగన్ రెడ్డికి మహిళల గురించి మాట్లాడే హక్కు ఉందా? అన్నారు. చెల్లెలు డాక్టర్ సునీతకే రక్షణ కల్పించలేని జగన్ రాష్ట్రంలోని మహికలకు ఏం రక్షణ కల్పిస్తాడనీ ప్రశ్నించారు. మహిళల పట్ల జగన్ రెడ్డిది మొసలి కన్నీరేనన్నారు.

చైతన్యరథం

# ఎన్ఆర్ఐ టిడిపి సెల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్ఆర్ఐ టిడిపి సెల్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంపవర్మెంట్ సెంటర్ ఫ్యాకల్టీ, ఉద్యోగులు మరియు విద్యార్థులు మహిళా దినోత్సవాన్ని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీసుల్లో ఘనంగా జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఆఫీసులో పార్టీ కార్యకర్తల పిల్లల కొరకు ఎన్నారై టిడిపి సెల్ అధినేత డాక్టర్ రవి వేమూరి ఆధ్వర్యంలో ఎంపవర్మెంట్ సెంటర్ నడపడం అందరికి విదితమే. ఈ సెంటర్ ద్వారా సాఫ్ట్వేర్, డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ పైథాన్, జావా, డేటా అనలటిక్స్ మరియు టాలీ, ఇంగ్లీష్ కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఐటిఐ మరియు డిప్లమా వారికి ఇండస్ట్రియల్ ఎలక్ట్రిషన్ వగైరా లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. తదుపరి వారికి ఉద్యోగాలలో అవకాశం కూడా కల్పిస్తారు. మూడు నెలల కాలంలో దాదాపు 80 మందికి పైగా వివిధ రకాల ఉద్యోగాల్లో చేరారు. నేటి మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, కల్చరల్ గా, పొలిటికల్ గా వారు సాధించే మరియు సాధించవలసిన ఆవశ్యకత గురించి చర్చించడం జరిగింది. తరువాత కేక్ కట్ చేసి అందరూ సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ శ్రీమతి యామిని, శ్రీమతి భాను, శ్రీమతి భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో జెసి అష్మిత్‌రెడ్డి ప్రచారం



తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీ నందు గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి మన తెలుగుదేశం పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ జెసి అష్మిత్ రెడ్డి అభ్యర్థించారు. అంతేకాకుండా ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు , వాటిని మార్చేందుకు విద్యావంతులుగా మనం చేయాల్సిన చేయగలిగిన పలు అంశాల గురించి వారితో చర్చించడం జరిగింది. అసలు మండలినే రద్దు చేయాలి అన్న ముఖ్యమంత్రి తిరిగి ఇప్పుడు ఎలాగైనా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డదారులు తొక్కడానికి కూడా వెనకడుగు వేయకపోవడం చూస్తే వారి ఆట నిలకడలేని తనంకి నిదర్శనం అన్నది వారికి గుర్తు చేయడం జరిగింది. ఉద్యోగులు, విద్యార్థులు ఆఖరికి గృహిణీలు కూడా ఈ ప్రభుత్వ పాలనతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని వారికి గుర్తు చేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు అనివార్యం ఆ మార్పు మీతోనే సాధ్యం మీతోనే మొదలు అన్న విషయాన్ని గ్రాడ్యుయేట్ ఓటర్లకు తెలపారు. ఆ తరువాత అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా జెసి అష్మిత్‌రెడ్డి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నందు మహిళా కౌన్సిల్ సభ్యులు, మహిళా కార్యకర్తలు, కో ఆప్షన్ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు జెసి అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడండి

### టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పీఎం లక్ష్మి ప్రసాద్



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టీడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణంలోని పావని హాస్పిటల్, చిన్నారి హాస్పిటల్, హృదయ హాస్పిటల్, సతీష్ ఎండోక్యూర్ హాస్పిటల్, మాధురి హాస్పిటల్, గఫూర్ హాస్పిటల్, అహ్మద్ హాస్పిటల్ తదితర హాస్పిటల్ డాక్టర్లందరినీ కలుస్తూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రు ఎన్నికల్లో టిడిపి అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో 20వ ఏరియా ఇన్చార్జి అండ్ డాక్టర్ సెల్ స్టేట్ సెక్రటరీ డాక్టర్ పి ఎం లక్ష్మీ ప్రసాద్ 21వ ఇన్చార్జి చెరుకు తోట పవన్ కుమార్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాయలసీమ తూర్పు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు మద్దతుగా బుధవారం పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లు లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ పరిశీలకురాలు భీమనేని వందనాదేవి



## అరాచక ప్రభుత్వ అంతానికి నాంది పలకండి

### మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు

వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నేటి వరకు రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసినటువంటి అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపెందుకు విద్యావంతులు మేధావులు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి వైసిపి ప్రభుత్వం అంతానికి నాంది పలకాలని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు తెలియజేశారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా మండలంలోని మురడి హనుమాపురం కళ్యం తదితర గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఎన్నికల విస్తృత ప్రచారం బిబి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని పాఠశాలలో ఉపాధ్యాయులు పట్టభద్రులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు యువతకు అనేక బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత వాటిని తుంగలో తొక్కి నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు రాష్ట్రంలో ఇలాంటి విద్రోహ చర్యలు కొనసాగిస్తున్నటు వంటి వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపెందుకు ఈనెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేస్తున్నటువంటి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి తమ అమూల్యమైన ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరడమైనది ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, మాజీ ఎంపీపీ క్లస్టర్ ఇంచార్జ్ కాదలూరు మోహన్ రెడ్డి, వెంకట రెడ్డి, ఎంపీటీసీలు మురడి గంగాధర, మొండి మల్లికార్జున, మాజీ సర్పంచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం



# తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనలు

**దేవినేని ఉమామహేశ్వరరావు**

"లోకేశ్ యువగళం యాత్ర 500 కిలోమీటర్లు కూడా పూర్తికాక ముందే జగన్మోహన్ రెడ్డి, అతని మంత్రులు, ఎమ్మెల్యేల్లో వణుకు మొదలైందని, ఎంపీ మిథున్‌రెడ్డి వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు విమర్శించారు. పీలేరు నియోజకవర్గం యువగళం క్యాంప్ నుంచి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు తాను తీసుకొచ్చిన పరిశ్రమలు,కంపెనీల ముందుకాకుండా మీ ప్రభుత్వంలో పునాదులకూడా లేవని. వాటిముందు లోకేశ్ సెల్ఫీలు తీసుకోవాలా మిథున్ రెడ్డి? మీరుకట్టిన మెడికల్ కాలేజీలు ఎక్కడున్నాయి మిథున్ రెడ్డి?అని ప్రశ్నించారు. ఎన్ని మెడికల్ కాలేజీలకు కేంద్రప్రభుత్వం అనుమతిచ్చింది? ఇరిగేషన్ గురించి, సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత, నైతికత మిథున్ రెడ్డికి, జగన్మోహన్ రెడ్డికి ఉన్నాయా? అని అన్నారు. నీరు-చెట్టు పథకం ద్వారా రాష్ట్రానికి ఏంచేశామో, చంద్రబాబు ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచారని. దానిపై మాట్లాడే ధైర్యం మిథున్ రెడ్డికి, దద్దమ్మ ముఖ్యమంత్రికి ఉందా? అని అన్నారు. నాలుగేళ్లలో రాష్ట్రంలో ఎన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేశారో, ఎన్ని ఎకరాలకు నీళ్లిచ్చారో తక్షణమే పూర్తి వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేయగల దమ్ము, ధైర్యం జగన్‌కి, మిథున్ రెడ్డికి ఉన్నాయా? అని అన్నారు. ఎన్నిచెరువులు, ఎన్నికుంటలు, ఎన్నికాలువలు బాగుచేశారో చెప్పగలరా, 45నెలల్లో రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకోసం ఎన్నివేలకోట్లు ఖర్చుపెట్టారో చెప్పండని అడిగారు. తమ ప్రభుత్వంలో రూ.64 వేలకోట్లు ఖర్చుపెట్టామని ఆధారాలతోసహా చెప్పగలమని. జగన్మోహన్ రెడ్డి కళ్లల్లో ఆనందంకోసం బూతుల సంస్కృతిని రాష్ట్రానికి తీసుకొచ్చింది మీరు కాదా? అని అన్నారు. లోకేశ్ గురించి, కుటుంబాల గురించి మాట్లాడింది ఎవరు? బూతులు మాట్లాడే సంస్కృతిని తీసుకొచ్చింది ఎవరు? జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసం, రాష్ట్రానికి బూతుల సంస్కృ తి తీసుకొచ్చింది మీరు కాదా? అని ప్రశ్నించారు. విశాఖలో జరిగింది గ్లోబల్ సమ్మిట్ కాదు..లోకల్ సమ్మిట్ అని తాము అంటున్నాం. లక్షల ఎకరాలుకొట్టేసే కార్యక్రమంలో భాగంగానే దాన్ని నిర్వహించారని ఆరోపించారు. మీదగ్గర చిత్తశుద్ధి, పారదర్శకత ఉంటే సమ్మిట్ లోచేసుకున్న ఎంవోయూలను ఎందుకు బయటపెట్టడంలేదు? వాటివివరాల్ని దాచాల్సిన అవసరం ఏమొచ్చిందని అన్నారు. పెద్దపెద్ద కంపెనీలు వస్తే, లక్షల ఉద్యోగాలు రాబోతుంటే, వాటిగురించి ప్రజలకు చెప్పడానికి ఎందుకు సంకోచిస్తున్నారని అడిగారు. లోకేశ్ సంస్కారవంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా వైసీపీప్రభుత్వ అవినీతిని ప్రజల ముందు పెడుతుంటే, దానిపై చర్చలేంటి మిథున్ రెడ్డి? ఏమైనా మాట్లాడాలంటే జనంలోనే మాట్లాడాలని అన్నారు.



రాయలసీమ తూర్పు ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ తరపున బుధవారం చీరాల నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ పరిశీలకురాలు పంచుమర్తి అనూరాధ

# చర్చకు సిద్ధమా?

## మిథున్ రెడ్డికి అమర్నాథ్‌రెడ్డి సవాల్



విశాఖ గ్లోబల్ సమ్మిట్ లో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల వివరాల్ని పబ్లిక్ డొమైన్ లో పెట్టడానికి ఎందుకు సంకోచిస్తున్నారని మాజీ మంత్రి అమర్నాథ్‌రెడ్డి ప్రశ్నించారు. పీలేరు నియోజకవర్గం యువగళం ప్రదేశంలో విలేకరులతో మాట్లాడుతూ బోగస్ కంపెనీలు, బోగస్ ఒప్పందాల బాగోతం ప్రజలకు తెలుస్తుందన్నారు. యువగళం యాత్రలో ఎక్కడా లోకేశ్ వ్యక్తిగతవిమర్శలు చేయడంలేదన్నారు. జగన్ పాదయాత్రచేస్తున్నప్పుడు తండ్రివయసున్న చంద్రబాబుని ఎన్నిమాటలన్నాడో, ఎంతగా దూషించాడో ఎంపీ మిథున్ రెడ్డి తెలుసుకుంటే మంచిదన్నారు. రాజశేఖర్ రెడ్డి అమలుచేసిన పథకాల్ని చంద్రబాబు కొనసాగించాడు. కానీ చంద్రబాబు ప్రజలకోసం తీసుకొచ్చిన 68పథకాల్ని జగన్ నిర్దాక్షణ్యంగారద్దు చేశాడన్నారు. "యువగళం పాదయాత్రపై, లోకేశ్ పై మాట్లాడేముందు ఎంపీ మిథున్ రెడ్డి, వైసీపీనేతలు గతంలో వారి నాయకుడు జగన్ చేసిన పాదయాత్రను, ఆసమయంలో అతను మాట్లాడిన తీరుని ఒక్కసారి గమనించాలన్నారు. తండ్రి వయసున్న చంద్రబాబుని ఏకవచనంతో సంబోధిస్తూ, పాదయాత్రసమయంలో జగన్మోహన్ రెడ్డి అనరాని మాటలు అన్నాడు. అలాంటిమాటలు గానీ, దూషణలుగానీ, దెప్పిపొడుపులుగానీ, యువగళంపాదయాత్రలో లోకేశ్ ఎక్కడా ఇప్పుడు చేయడంలేదన్నారు. లోకేశ్ ప్రతిరోజూ రాజకీయంగానే మాట్లాడుతున్నారు అనే వాస్త వాన్ని వైసీపీనేతలు తెలుసుకుంటే మంచిది. విద్యాదీవెన, అమ్మఒడి, వసతిదీవెన పథకా ల్ని తాము రద్దుచేస్తామని ఎక్కడ ఎప్పుడు చెప్పామో మిథున్ రెడ్డి, వైసీపీనేతలు చెప్పాలన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి అమలుచేసిన అనేకపథకాల్ని ప్రజలకోసం చంద్రబాబు కొనసాగించారు. కానీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే గతంలో చంద్రబాబు అమలుచే సిన పథకాల్ని నిర్దాక్షణ్యంగా రద్దుచేశాడు. ప్రజలు ఛీకొడుతున్నాకూడా జగన్ వాటిని అమ లుచేయడానికి ముందుకురాలేదన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో వేసిన రోడ్లు, రాయలసీమకు వచ్చిన ప్రాజెక్ట్ లు, పరిశ్రమలు అన్నీ చంద్రబాబు హయాంలోవచ్చినవే. జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో తీసుకొచ్చిన పరిశ్ర మ ఎక్కడైనా ఉందా..ఉంటే ఎక్కడుందో మిథున్ రెడ్డి చూపించాలి. సీమలో ఒక్కఎకరాకు అయినా జగన్ ఈ నాలుగేళ్లలో నీళ్లిచ్చాడా మిథున్ రెడ్డి? అని ప్రశ్నించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అభివృద్ధిపై తాము బహిరంగచర్చకు సిద్ధం. తమతో చర్చకు రావడానికి మిథున్ రెడ్డి సిద్ధమా? అని సవాల్ విసిరారు. గతప్రభుత్వంలో జిల్లాకు వచ్చిన ఎక్స్ టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్ లు అన్నీ లోకేశ్ మంత్రిగా ఉన్నప్పుడు వచ్చినవే. ఆయన పంచాయతీరాజ్ శాఖమంత్రిగా జిల్లాకు తీసుకొచ్చిన రోడ్లకు సంబంధించిన టెండర్లన్నీ ఎవరు పొందారో మిథున్ రెడ్డికి తెలియదా? కుప్పం, మదనపల్లి, పీలేరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరులో రోడ్లకుసంబంధిం చిన టెండర్లన్నీ ఎవరు పొందారో, రోడ్లు ఎవరు వేశారో, ఏప్రభుత్వ సహకారంతో వేశారో జిల్లా వాసులకు బాగా తెలుసునని అన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో వైసీపీప్రభుత్వం ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఏంచేసిందో మిథున్ రెడ్డి చెప్పాలన్నారు.

# రోజా ఆరిపోయే బ్రాండ్

**గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ లో ఏం సాధించారో వివరంగా తెలపాలి - టీడీపీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి**



రోజా ఫైర్ బ్రాండ్ కాదు.. ఆరిపోయే బ్రాండ్ అని టీడీపీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పీలేరు నియోజకవర్గం యువగళం క్యాంప్ సైట్ నుండి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... లోకేష్ ది ఫేక్ పాదయాత్ర అని రోజా అనడం సూర్యుడిపై ఉమ్మివేయడంలాంటిదేనన్నారు. ఇది ఫేక్ పాదయాత్ర అయితే రోజా పాదయాత్రలో పాల్గొని ప్రత్యక్షంగా చూడాలి. ఫేకో కాదో తెలుస్తుందన్నారు. ఎక్కడో కూర్చొని ఫేక్ అనడం ఎంతవరకు సమంజసం? రోజా పై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోల్స్ జరుగుతున్నాయి. వళ్లు బాగా పెరిగిందని అసభ్యకర కామెంట్స్ వస్తున్నాయి. లోకేష్ పాదయాత్రలో పాల్గొంటే పెరిగిన వళ్ళు తగ్గొచ్చు సలహా ఇచ్చారు. మీ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టునైనా తేగలిగారా? ఏదైనా మాటల్లో కాదు. చేతల్లో చేసి చూపాలన్నారు. మంత్రి పదవి వెలగబెట్టడంకాదు.. మంత్రిగా రాష్ట్రానికి ఏదైనా సాధించి చూపాలన్నారు. తిరుపతిలో ఒబరాయ్ హోటల్ వస్తోందని తిరుపతి పత్రికల్లో రెండు మూడు నెలలుగా ప్రచురిస్తున్నారు. ప్రస్తుతం కొత్తగా గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ లో రావడమేంటనీ ప్రశ్నించారు. తెలుగుదేశం నాయకులు ప్రజల సమస్యలు, రాజకీయాలపై మాట్లాడుతున్నారని, వైసీపీ నాయకులు ఒక్క వాస్తవం మాట్లాడడంలేదనీ, తిట్లు, దూషణలు తప్పఅభివృద్ధి గురించి మాట్లాడింది లేదనీ అన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ఒక ఫేక్ సమ్మిట్. గ్లోబల్ ఇన్వెస్ట్ సమ్మిట్ లో ఎమ్ ఓ యూ లు జరిగాయంటున్నారు. జరిగిన ఎంఓయూలు ప్రజలకు వివరంగా చూపడంలేదు, జాబితాలో వివరంగా వివరాలు ఇవ్వడంలేదనీ విమర్శించారు. రాష్ట్రానికి 378 కంపెనీలు వచ్చాయంటున్నారు, 70 కంపెనీల పేర్లు కూడా చెప్పలేకపోతున్నారన్నారు.జగన్ దావోస్ వెళ్లడానికి రూ. 12 కోట్లు ఖర్చు పెట్టారు. 2 కంపెనీలు మాత్రమే తెచ్చారు. అవి కూడా వారికి దోచిపెట్టే కంపెనీలేనని ఆరోపించారు. ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ లో రూ.123 కోట్లు ఆస్తి కలిగిన ఇండోసోల్ కంపెనీ రూ.76 వేల కోట్లు పెట్టుబడి పెడతానని, 13,200 ఉద్యోగాలు కల్పిస్తానంటే ఎవరైనా నమ్ముతారా? అని ప్రశ్నించారు. షిర్డీ సాయి కంపెనీకి రూ.1,340 కోట్ల ఫిక్స్ డ్ అసెట్ ఉంటే రూ.8,850 కోట్లు ఎలా పెట్టుబడి పెట్టగలదు? ఈ ప్రాజెక్టు పెట్టడానికి 25వేల ఎకరాలు కావాలంటున్నారు. ఈ భూమి రాష్ట్ర ప్రభుత్వం దోచుకోవడానికే ఈ ప్రయత్నాలనీ అన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఎన్నికంపెనీలు వచ్చాయో మేంచూపామని, లోకేశ్ విలేకరుల సమావేశం పెట్టి ఏ ఏ జిల్లాలో ఏ ఏ కంపెనీ వచ్చిందో మ్యాప్ తో సహా చూపించారన్నారు.

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ నాయకులు ఒక్క వాస్తవం మాట్లాడడంలేదు. తిట్లు, దూషణలు తప్పఅభివృద్ధి గురించి మాట్లాడింది లేదు. వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ఒక ఫేక్ సమ్మిట్.

- గొల్లపల్లి, సూర్యారావు, మాజీ మంత్రి

## పాలకొండలో ఘనంగా మహిళా దినోత్సవం



పాలకొండ నియోజకవర్గం నక్కలపేట సాయి రాం గుడి కళ్యాణ మండపంలో "ఘనంగా మహిళా దినోత్సవం" జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం టీడీపి ఇన్చార్జ్ నిమ్మక జయక్రిష్ణ , పరిశీలకులు కాశీ నవీన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. జయక్రిష్ణ మాట్లాడుతూ సమాజంలో పురుషుల కంటే.మహిళలే అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని అన్నారు.మహిళల పట్ల వివక్ష తొలగించేందుకే. వారి హక్కులు తెలియజేసేందుకు మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం రంగం ఏదైనా పోటీ ఎంతైనా పురుషులతో దీటుగా రాణిస్తున్నారు.అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా "మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు" తో పాలకొండ నియోజకవర్గం మహిళలతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ .పరిశీలకులు కాశీ నవీన్ కుమార్, రాష్ట్రకార్యదర్శి కర్నేన. అప్పల నాయుడు, సెల్ రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక. చంద్రరావు, మహిళలు కనుముల. లలిత కుమారి.కర్నేన.యోగితా.బిడ్డిక.ధమయంతి.నాయుడు.సిరిపురపు.చూడామని.సురవన్న.సరస్వతి.పొట్నూరు.శోభరాణి.కౌన్సిలర్అడపా.జయ.అడపా.అప్పలనారాయణ.ఆరిక.సువర్ణ.కహరంగి.వరలక్ష్మి పాల్గొన్నారు.

## కురుపాం మండలంలో ఘనంగా మహిళా దినోత్సవం



యం.యల్.సి వారి నివాసమందు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో పార్టీ అధినేత సి.బి.యన్. కనెక్ట్ అనే కార్యక్రమం ద్వారా వర్చ్యుయల్ సమావేశంలో కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారితో మాజీ జెడ్.పి.టి.సి సభ్యురాలు నియోజకవర్గ తే.దే.పా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి సేనపతి పావని, మాజీ జెడ్.పి.టి.సి సభ్యురాలు అరుకు పార్లమెంట్ మహిళా ప్రతినిధి శ్రీమతి డొంకాడ మంగమ, మాజీ జెడ్.పి.టి.సి సభ్యురాలు అరుకు పార్లమెంట్ మహిళా ప్రతినిధి శ్రీమతి అక్కేన జగదీశ్వరి, మాజీ సర్పంచ్ నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి దాసర జ్యోతిర్మయి తదితర మహిళా ప్రతినిదులు పాల్గొన్నారు.

## వేపాడ చిరంజీవిరావు గెలుపునకు కృషి: మాజీ మంత్రి గొల్లపల్లి




మాడుగుల నియెజకవర్గం, మాడుగుల మండలం, ఎం కోడూరు గ్రామంలో మాజీమంత్రి వర్యులు గొల్లపల్లి సూర్యరావు, మాడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పివిజి కుమార్ లు పట్టభద్రుల యం ఎల్ సి అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు తరుపున విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పి సత్యవతి, అనకాపల్లి పార్లమెంటు రైతు విభాగం అధ్యక్షుడు గొల్లవెల్లి శ్రీరామ్ మూర్తి, యూనిట్ ఇన్చార్జులు జెల్లీ సూర్యప్రకాశ్ రావు, అప్పన రమణ, అప్పన భాస్కరరావు, ఆనంద్, కట్టా భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



మాడుగుల నియోజవర్గంలో మాడుగుల పట్నం మహిళ దినోత్సవ వేడుకలో చంద్రబాబు ప్రసంగాన్ని ఆలకిస్తున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు. మాడుగుల నియోజవర్గ ఇన్చార్జ్ పివిజి కుమార్ మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో లక్షుంనాయుడు



బొబ్బలి నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా తెర్లాం మండలంలో గల చుక్కవలస, నెమలాం గ్రామాలలో మాజీ శాసనసభ్యులు తెంటు. లక్షుంనాయుడు ఇంచార్జ్ ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) ఇరువురు కలసి మండల, గ్రామ ముఖ్య నాయకులతో కలసి ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఉన్న ప్రతీ ఓటర్ దగ్గరకు వెళ్లి వారందరికి మన తెలుగుదేశం పార్టీ బలపరచిన అభ్యర్థి వేపాడ.చిరంజీవి రావుకి మొదట ప్రాదాన్యత ఇస్తూ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది.

## గంజాయి విక్రయాలకు రాజధానిగా ఏపీ : మన్నవ



అన్నపూర్ణగా కోట్లాది మంది ఆకలి తీర్చిన ఏపీ నేడు గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల జాబితాలో మొదటి స్థానంలో నిలవడం బాధాకరమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ అన్నారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లో బయటపడుతన్నయని, వైసీపీ పాలనలో ఏపీ ఒక గంజాయి విక్రయాలకు రాజధానిగా మారిపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు. దురదృష్టవశాత్తు స్కూల్స్, యూనివర్సిటీల్లో విద్యార్థులు కూడా గంజాయి బారిన పడుతున్నారని ఫలితంగా యువత పెడదారి పట్టడమే కాకుండా మత్తులో దాడులకు పాల్పడుతూ ప్రాణాలు తీస్తున్నారని అన్నారు. ఇటీవల గుంటూరు నగరంలో మైనర్లు గంజాయి సేవించి హత్యలు, దాడులు, దోపిడీలకు పాల్పడటం పట్టణ వాసుల్ని భయబ్రాంతులకు గురిచేసిందన్నారు. ఇటువంటి చర్యలపై పోలీసులు సైతం చూసిచూ డటనట్ల వ్యవహరించడం సరికాదని, శాంతి భద్రతలపై దృష్టి సారించి గంజాయిని అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మారేవరకు టీడీపీ పోరాటం చేస్తుందని మోహన కృష్ణ ప్రకటించారు.

## భూమిరెడ్డిని గెలిపించాలని అభ్యర్ధన : ఆలం నరసానాయుడు

శింగనమల నియోజకవర్గం నార్పల మండలం గూగూడు గ్రామంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించిన రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ జగన్ పాలలో పాలనలో పారదర్శకత పూర్తిగా లోపించింది అని అన్నారు. సహజ వనరుల ను ప్రజల సొమ్మును దోచుకుని తినడానికే వైసిపి నాయకులు అధికారం లోకి వచ్చినట్లుందన్నారు. అభివృద్ధి మృగ్య మైన రాష్ట్రంలో అరాచకం రాజ్యమేలు తుందన్నారు.జగన్ దుష్ట పాలనపై మేధావులు సాధించే తొలి అస్త్రం ఎమ్మెల్సీ ఓటు కావాలన్నారు గాడి తప్పిన వ్యవస్థలను చక్కదిద్దే శక్తి ఒక చంద్రబాబునాయుడుకే ఉందన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రక్తహీనతతో గర్భిణీ మృతి చెందడం దారుణం. జగన్ ప్రభుత్వం ప్రచారానికి, వాస్తవానికి తేడా ఇదే. ప్రచారానికి పెట్టే ఖర్చులో కొంత ప్రజల ప్రాణాలు కాపాడటానికి పెట్టండి.
- పంచుమర్తి అనురాధ, టీడీపి నాయకురాలు






తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి తిరుపతి నియోజకవర్గంలో దొంగ సర్టిఫికెట్లతోటి, దొంగ డోర్ నెంబర్లతో దొంగ ఓట్లు పెద్ద ఎత్తున గుర్తించి డాక్యుమెంట్స్ రూపంలో అన్ని దారాలతో తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్లో పాలకొల్లు ఎమ్మెల్యే డా॥ నిమ్మల రామానాయుడు, సుగుణమ్మ, టీడీపి నాయకులు కంప్లైంట్ చేశారు. కంప్లైంట్ చేసినందుకు గాను రశీదు ఇవ్వడానికి పోలీసులు నిరాకరించారు. దీంతో నిమ్మల, టీడీపి నాయకులు స్టేషన్లలోనే నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రజాప్రతినిధుల పరిస్థితి ఇలా ఉంటే, సామాన్యుల పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉందో అని విమర్శించారు. న్యాయం కోసం స్టేషన్‌కు వెళితే సరిగా సమాధానం పోలీసులు చెప్పడం లేదన్నారు. ఇచ్చిన కంప్లైంట్‌కు సరిగా దర్యాప్తు జరిగి చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాకినాడ టీడీపి మహిళా నాయకులతో చంద్రబాబు ముఖాముఖి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మహిళా దినోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జూమ్ ద్వారా మహిళలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు

## రాంజీ బాబుకు ఘన నివాళులు



ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలంలో తెలుగుదేశం పార్టీ మాజీ తెలుగు యువత అధ్యక్షులు మాగంటి రాంజీ బాబు రెండవ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో బుధవారం కైకలూరు మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ మాగంటీ రాంజీ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల టీడీపీ అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి పైడిమర్రి మాల్యాద్రి, జిల్లా టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీ రాణి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటి లింగం బాబు, కైకలూరు మాజీ జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మీ, మండవల్లి మండల టీడీపీ అధ్యక్షులు నారగాని నాగేశ్వరరావు, మండవల్లి మండల టీడీపి ప్రధాన కార్యదర్శి పళ్ళెం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడాలి



రాష్ట్రంలో హింసాత్మక, అరాచక పాలన సాగుతుందని ప్రజలు చరమగీతం పాడాలని టీడీపీ గ్రామ అధ్యక్షుడు పెన్మెత్స వివేక రాఘవేంద్రరాజు అన్నారు. పాలమూరులో మంగళవారం రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. టోల్ ఫ్రీ నంబర్‌కు ప్రజలు మిస్డ్ కాల్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాన్ని అవలంబిస్తుందని ప్రజలు సరైన సమయంలో ఓటు హక్కు ద్వారా జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించటం ఖాయమన్నారు. మండల బూత్ క్లస్టర్ కన్వీనర్ చింతపల్లి రామకృష్ణ, కలిదిండి రంగరాజు, మేడిశెట్టి నాగేశ్వరరావు, బండారు అంజిబాబు, జక్కం శెట్టి సత్యనారాయణ, ఆళ్ల జానకి రామయ్య, షేక్ ఆలీ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదు

### ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు



మండపేట ప్రజల సమస్యలపై తోట త్రిమూర్తులుకి చిత్తశుద్ధి లేకపోవడంతోనే తాపేశ్వరం - ద్వారపూడి రోడ్డు పనులు కాలయాపన చేస్తున్నారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు నెలలో ధర్న అని ముందు రోజు చెప్పితే తర్వాత రోజు నన్ను గంగవరం పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లరని, పైగా పనులు చేస్తుంటే నేనేదో చిల్లర రాజకీయాలు చేస్తున్నానని, మూడు నెలల్లో పండగకు పూర్తవుతదన్న రోడ్డు పనులు ఈ రోజుకి కూడా అవ్వలేదని, పనులు ఆపి రెండు నెలల పైనే అవుతుందని, చెట్లు తొలగింపులో భాగంగానే రోడ్డు పనులు ఆపమని సాకుగా చెబుతున్నారని, ఎన్ని రోజులు చెట్లు తొలగిస్తారని, ఈరోజుకి 50 శాతం మాత్రమే పని పూర్తి చేశారని, అది కాకుండా మధ్యలో సుమారు 400 మీటర్లు స్వీట్స్ స్టాల్స్ దగ్గర పని చేయకపోవడానికి అక్కడ చెట్లు ఎక్కడ ఉన్నాయని ఎమ్మెల్యే వేగుళ్ల ప్రశ్నించారు. ప్రతిసారి ప్రెస్ మీట్‌లో వేగుళ్ళకు సమాధానం చెప్పనవరం లేదని అంటున్న తోట త్రిమూర్తులు ప్రజలకు సమాధానం చెప్పితీరాలన్నారు. ఎంతసేపు ఏ రకంగా కాలయాపన చేయాలని, మీ కమిషన్ల కోసం ఆలోచన తప్ప ఎక్కడా కూడా ప్రజల పట్ల వారి ఇబ్బందుల పట్ల మీకు ఎటువంటి చిత్తశుద్ధి లేదని, మీరు చేస్తున్నటువంటి అక్రమదందాతో క్వారీ లారీల దుమ్ముతో ప్రజలు నరకం చూస్తున్నారని అన్నారు. అనేక రోడ్లు తూ తూ మంత్రంగా ప్యాచ్ వర్క్ జరుగుతున్నాయన్నారు, సగానికి పైగా కమీషన్ల రూపంలో తినేస్తున్నారని అన్నారు. మెహర్బాబా ఆశ్రమం దగ్గర పనులు చేయడానికి అడ్డంకి ఏమిటని ప్రశ్నించారు. తాపేశ్వరం బైపాస్ రోడ్డును కూడా అటకెక్కించారని అన్నారు. ఏది ఏమైనా తాపేశ్వరం రోడ్డు మొదలు పెట్టి పూర్తి చేయకపోతే ప్రజల తరపున తెలుగుదేశంపార్టీ తరపున పోరాటం చేస్తానని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల రాంబాబు, సత్తిబాబు పాల్గొన్నారు.

## సాగునీరు లేక కౌలు రైతులకు తప్పనికష్టాలు

కోనసీమ జిల్లా లో కౌలు రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ప్రాణానికి ప్రాణంగా కాపాడుకున్న వరి పంట కళ్ళముందే ఎండిపోతుంటే దిక్కుతోచక దిగాలుపడుతున్నారు. ఒకటో రెండో కాదు ఏకంగా వందలాది ఎకరాల్లో ఇదే పరిస్థితి కౌలు రైతుల కంటకన్నీరు పెట్టిస్తోంది. ముమ్మిడివరం మండలం అయినాపురం, సూరాయి చెరువు, పోమిదేవరపాలెం, చెయ్యేరు గున్నేపల్లి తదితర గ్రామాల్లో రైతులు చేతికొచ్చిన వరి పంట ఎండిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం సింగనమల మండలం కల్లుమడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భూమిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డిని గెలిపించడానికి కృషి చేయాలని చింతమనేని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ ఎమ్మెల్సీ ను గెలిపించాల్సిందిగా కోరారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



విశాఖ సమ్మిట్ పేరుతో లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని అసత్య ప్రచారాలు సాగిస్తూ రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి జగన్ మోగిస్తున్నాడు. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని చెప్పడం అబద్ధమే. - ధూళిపాళ్ల నరేంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యే

## అధికారులు నిద్రపోతున్నారా ?: టిడిపి నేతలు



మచిలీపట్నం నియోజకవర్గంలో సి ఆర్ జెడ్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములలో అధికార పార్టీకి చెందిన నేతలు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతూ మట్టిని తరలిస్తుంటే సంబంధిత అధికారులు నిద్రపోతున్నారా లేకుంటే అధికారులు కూడా అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారా అనే సందేహం వస్తుందని తెలుగు దేశం పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బృందం మంగినపూడి తపసుపుడి గిరిపురం బీచ్ పరిధిలో ఉన్న సి ఆర్ జెడ్ ఏరియాను సందర్శించడం జరిగింది. స్థానికంగా పెద్ద ఎత్తున అక్రమ మట్టితవ్వకాలను పరిశీలించి మట్టి తవ్వకాల మిషన్ లారీలను చూపిస్తూ ఇంత దారుణంగా పట్టపగలు పెద్దపెద్ద యంత్రాలను పెట్టి అక్రమంగా సి ఆర్ జెడ్ పరిధిలోని మట్టిని తరలిస్తుంటే కనీసం దీని గురించి పట్టించుకునే అధికారే లేడా అనే విస్మయం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఎకరాకు పాతిక లక్షల రూపాయల ప్రభుత్వం చెల్లించి పోర్టు కొరకు భూములను సేకరిస్తే ఈ ప్రభుత్వం పోర్టు నిర్మాణం పేరుతో మీనమేషాలు లెక్క పెడుతూ రైతులు ఇచ్చిన భూములలో మూడు అడుగుల నుంచి నాలుగు అడుగుల వరకు గోతులు తీస్తూ మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. అంతేకాకుండా ఎంతో ప్రమాద కరమైన ప్రదేశమైన ఈ సి ఆర్ జెడ్ పరిధిలో కూడా అక్రమ తవ్వకాలు చేస్తూ మట్టిని తరలిస్తున్నారు ఇది భవిష్యత్తుకు ఎంతో ప్రమాదకరమని తెలిసినప్పటికీ ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడాన్ని చూస్తే సిగ్గేస్తుంది. కనీసం ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి మొండి నిద్ర వీడి ఈ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. లేనిపక్షంలో దీనిపై దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసి దీని వెనుక ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు చట్టపరంగా అందరిమీద చర్యలు తీసుకునేలా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



గొల్లపూడి కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా సమానత్వం కోసం, సాధికారత కోసం ఆది నుంచి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది స్త్రీకి ఆస్తిలో సమానహక్కు, రాజకీయాలలో మహిళలకు రిజర్వేషన్, మహిళల ఆర్థిక స్వతంత్రను ఇచ్చిన డ్వాక్రా సంఘాలు మొదలైనవి ఆ కృషిలో భాగమే అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మైలవరం, తిరువూరు నియోజకవర్గ తెలుగుమహిళలు సీబీఎన్ కనెక్ట్ (వర్చువల్ సమావేశం) ఈవెంట్ ద్వారా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఉమ్మడి కృష్ణాజిల్లా జడ్పీ మాజీ ఛైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి, విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలకు జగన్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించారని మండిపడ్డారు. మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని ప్రకటించి.. అదే మద్యపానంపై డబ్బులు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు అన్ని రకాలుగా చంద్రబాబు నాయుడు గారు ఆదుకుంటారని అన్నారు. మహిళా సమానత్వం కోసం, సాధికారత కోసం ఆది నుంచి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోందని, స్త్రీకి ఆస్తిలో సమానహక్కు, రాజకీయాలలో మహిళలకు రిజర్వేషన్, మహిళల ఆర్థిక స్వతంత్రను ఇచ్చిన డ్వాక్రా సంఘాలు మొదలైనవి ఆ కృషిలో భాగమేఅన్ని ఇలా అన్ని విషయాల్లో మహిళలను టీడీపీ గౌరవించిందని గుర్తుచేశారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలను చిన్న చూపు చూసిందన్నారు. మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు బొమ్మసాని జ్యోతి, మహిళా నేతలు సాదనాల వెంకటేశ్వరమ్మ, నర్రా క్రాంతి, నాదెళ్ళ నాగమణి, బలుమూరి నాగపద్మ, ఎస్. ఇంద్రాణి, గుణవతి, ధరణికోట విజయలక్ష్మి, కలమికొండ శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై సీఈకి వినతి పత్రం

రైతు సమస్యలపై టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సీఈకి వినతి పత్రం అందజేసారు. జగ్గయ్యపేట నియోజకవర్గ రైతు సమస్యల మీద ఈరోజు రైతు సంఘం మరియు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా, ఖమ్మం చీఫ్ ఇంజనీర్ వారి కార్యాలయానికి వెళ్లి జగ్గయ్యపేట నియోజకవర్గ సరిహద్దులో ఉన్న, డివిఆర్ బ్రాంచ్ కెనాల్ మరియు బోనకల్ బ్రాంచి కెనాల్ పైన గల మొక్కజొన్న, మిర్చి, పైర్లకు నీటి ఎద్దడి వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిం టున్నాయి, కావున రైతులు సాగునీటి సమస్యలపై తగు చర్యలు తీసుకొని రైతులు పంటలను కాపాడవలసినదిగా సీఈకి వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం హుస్సేన్ (పసుబాబు), వడ్లమూడి రాంబాబు, కానూరి కిశోర్, ఉయ్యూరి అప్పారావు, జామ ఆనందరావు, చిట్టూరి రమేష్, పెద్ది రామారావు, కర్రి చిన్న నర్మనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



### తెనాలిలో మహిళా దినోత్సవం

తెనాలి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని నారా చంద్రబాబు నాయుడుతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మహిళలతో సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా అభివృద్ధికి చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన మహిళలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గం మహిళలు పలువురు పాల్గొన్నారు.



జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తాడికొండ నియోజక వర్గం టీడీపీ ఇంఛార్జి తెనాలి శ్రావణ్ కుమార్.



విజయవాడ పశ్చిమ నియోజకర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని ఆదేశాల మేరకు మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ సీబీఎన్ కనెక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ తెలుగు మహిళలు.



జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం. కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు వర్చువల్ గా కార్యక్రమంలో పాల్గొని మహిళలతో మాట్లాడటం జరిగింది.

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/

అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్నారు ఒక్క ఉద్యోగినైనా రెగ్యులర్ చేశారా? ఆత్మ పరిశీలన ద్వారా వాస్తవాలు తెలుసుకొని వైకాపా ప్రలోభాల్ని తిప్పికొట్టాలి.
- కందుల నారాయణరెడ్డి, మాజీ మంత్రి



# టిడిపిలో చేరిన 300 మంది వైకాపా నాయకులు



విడవలూరు మండలం రామచంద్రాపురం పంచాయితీ లోని పాతూరు,లక్ష్మీపురం నుండి 300 మంది వైకాపా నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ,కోవూరు నియోజకవర్గ ఇందార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పోలంరెడ్డి దినేష్ రెడ్డి గెలుపుకోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రసన్న కుమార్ రెడ్డికి అభివృద్ధి చేయడం, మనుషులను గౌరవిం చడం చేతకాదని అన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి రామచంద్రాపురం పంచాయి తీకి కానీ మత్స్యకారులకు కానీ చేసిన మంచి ఏమి లేదన ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మత్స్యకారులను మోసం చేశారు అని అందుకే మా గ్రామాలను అభివృద్ధి చేసిన పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పోలంరెడ్డి దినేష్ రెడ్డి సారధ్యంలో పనిచేయడానికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. పాతూరు నుండి 100 మంది కృష్ణా పట్నం శీనయ్య నాయక త్వంలో చేరారు. లక్ష్మీపురం 200 మంది చేరారు మాజీ సర్పంచ్ కోమారి ప్రభాకర్ .కోడూరు బుజ్జయ్య,ముక్కంటి కృష్ణయ్య, కంజి తాతయ్య తదితరులు చేరారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## కంచర్ల శ్రీకాంత్ గెలుపే లక్ష్యంగా ఐటిడిపి టీమ్



వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ రాయి సత్యనారాయణ సూచనల మేరకు బాలయపల్లి, పిగిలాం, సుబ్రమణ్యం, సిద్ధగుంట,కలగంధ గ్రామంలో ఉన్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఓటర్స్ ను కలిసి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును కంచర్ల శ్రీకాంత్‌కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసినదిగా కోరడమైనది. ఈ మండల ఐటీడీపీ కోర్డినేటర్ బూతు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ తీస్తామని చెప్పారు తీశారా? అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీ అలాగే ప్రతీ సంవత్సరం అన్నారు. ఇచ్చిన హామీ ఏమైంది, ప్రైవేట్ కంపెనీలో స్థానిక యువతకి 75%ఉద్యోగాలు ఏమైయ్యాయని ప్రశ్నించారు.



తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబంధించి తిరుపతి నియోజకవర్గంలో దొంగ సర్టిఫికెట్లతో, దొంగ డోర్ నెంబర్లతో దొంగ ఓట్లు పెద్ద ఎత్తున గుర్తించి డాక్యుమెంట్స్ రూపం లో అన్ని ఆదారాలతో తిరుపతి వెస్ట్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

# ఆత్మకూరులో టిడిపి గూటికి చేరిన నాయకులు

నెల్లూరు పర్యటనకు వచ్చిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చేనాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అబ్దుల్ అజీజ సమక్షంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరు మురళీ కన్నబాబు నాయకత్వంలో ఆత్మకూరు మండల నాయకుడు, మాజీ మహిమలురు పీహెచ్ సి చైర్మన్ వల్లూరు వెంకట రమణ రెడ్డి తెలుగుదేశంపార్టీలో ఆయన అనుచరుల తో చేరారు. వారికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షు లు కింజరాపు అచ్చెంన్నాయుడు పార్టీ



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మెట్టుకురు వెంకటేశ్వర్లు రెడ్డి,వల్లూరు చంద్రమోహన్ రెడ్డి, మెట్టుకురు ప్రభాకర్ రెడ్డి, సోమశిల కాలువ మాజీ చైర్మన్ రాపూరు శేషారెడ్డి,మహిమలురు చెరువు అధ్యక్షుడు మెట్టుకురు చిన రమణారెడ్డి, అల్లంపాటి కొండారెడ్డి, అయిరెడ్డి వెంక టేశ్వ ర్లు రెడ్డి, మెట్టుకురు రాజ గోపాల్ రెడ్డి,పెర్నాముల విరాచారి, షేక్ నాయు డు పల్లి మహబూబ్ బాషా, షేక్ ఖజా రంతుల్లా, షేక్ ఆశ్రఫ్ అలీ, పెర్నాముల శేఖరాచారి, పినపాల శ్రీహరి, మేకల బాలకొండయ్య,తదితరులు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుని సమావేశం



తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు, కుప్పం మున్సిపాలిటీల టిడిపి క్లస్టర్, యూనిట్ ఇంఛార్జ్‌లతో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకునిగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో ఓటర్లకు ప్రాధాన్యత ఓటును వేసే విధానాన్ని వివరించాలని క్లస్టర్, యూనిట్‌లకు తెలిపారు. ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయానికి కృషి చేయాలని కోరారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి : ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడురి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల మండలం యూనిట్ 41లో గల రామచంద్రకోట పంచాయతీలో 35 గ్రాడ్యుయేట్ ఓట్లు ఉండగా వారిని కలసి ఎమ్మెల్సీ అభ్యర్థి డా. కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాల్సి ందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేయటం జరిగింది. ఇంటింటికి తిరిగి నమూనా బ్యాలెట్ పేపర్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జీ, ఒంగోలు పార్లమెంటు టిఎస్‌టియూసీ ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు సుబ్బారాయుడు ఆవారి గ్రామ నాయకులు, బూతు కన్వీనర్లు మాలపాటి సుబ్బయ్య,యు. వెంకటేశ్వర్లు గ్రామ నాయకులు కర్ర వెంకటేశ్వరరెడ్డి మాజీ సర్పంచ్ దర్సనం దేవయ్య దర్సనం లాబాన్ దర్సనం దానియేలు దర్సనం చిన్న పోలయ్య దర్పనం వెంకట య్య దర్సనం మోజెష్ దర్సనం ఏషయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో మహిళలతో మాట్లాడిన చంద్రబాబు



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మహిళల తో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ జెడ్పీ చైర్మన్ చెంచల బాబు యాదవ్, వారితో పాటు నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాకి ప్రసాద్ ఉదయగిరి మండల పార్టీ అధ్యక్షుడు బయన్న దుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీ కుర్తి రవీంద్రబాబు, రియాజ్,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఆత్మకూరు నియోజకవర్గం, ఆత్మకూరు మున్సిపాలిటీ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగముగా..టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీ కన్నబాబు ఆదేశాలు మేరకు 10 వ వార్డుల్లో చల్లా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ లను కలసి మొదటి ప్రాదాన్యత ఓటును శ్రీ కంచర్ల శ్రీకాంత్‌కి వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

మీ ఓటే ఆయుధం. సరైన నిర్ణయం తీసుకుని టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నా.

- కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి



# తెలుగు దేశం పార్టీతోనే యువతకు భవిష్యత్తు



పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మంత్రాలయం నియోజకవర్గం

తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి కోరారు. రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తేనే యువతకు భవిష్యత్తు ఉంటుంది అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు మంత్రాలయం మండలంలోని బూదురు గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస రెడ్డి లక్ష్మారి గ్రామంలో తెలుగు దేశం పార్టీ బలపరచిన పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గ్రాడ్యుయేట్ ఓటర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు .

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కదిరి టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం గాండ్లపెంట మండలంలో గాండ్లపెంట, మల్లమీదపల్లి,సోమచేనుబయలు, తూపల్లిలో నిర్వహించారు. ప్రచారంలో బాగంగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టబద్రులైన ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పెందుర్తి శ్రీనివాస్ . జిల్లా అధికార ప్రతినిధి లిబండారు మనోహర్ నాయుడు మండల కన్వీనర్ కొండయ్య, క్లస్టర్ ఇంఛార్జి ప్రసాద్,యూనిట్ ఇంచార్జి ఆంజనేయులు, హరి,సభావత్, బాబదీన్ అక్రం భాష సనాఉల్లా మద్దివారిగొంది మాజీ సర్పంచ్ వెంకటేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమిరెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పట్టబద్రుల అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మద్దతుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పుత్త నరసింహారెడ్డి ఆదేశాల ప్రకారం ఈరోజు పెండ్లిమర్రి మండలం ఇసుకపల్లి గ్రామపంచాయతీ నందు యూనిట్ ఇన్చార్జి అన్నమయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పట్టభద్రులను మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగ మల్లారెడ్డి ప్రసాద్ రెడ్డి గంగాధర్ రెడ్డి సిరిగిరెడ్డి రాజారెడ్డి రామనాథరెడ్డి గ్రామ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నార్పల మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



సింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి సూచన మేరకు నార్పల మండల కేంద్రం మసీద్ వీధిలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఇంటింటికి తిరిగి ప్రదారం చేసిన కన్వీనర్ ఎరినాగప్ప, క్లస్టర్ ఇందార్జ్ పి.ఎల్ లక్ష్మీ నారాయణ, బూత్ ఇంచార్జ్ నడిమిటి రాము, బూత్ కన్వీనర్లు టీవీ రామానాయుడు, నిమ్మకాయల రామంజి, బావల్లి తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



అనంతపురం: తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జూమ్ ద్వారా మహిళలతో సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా అభివృద్ధికి చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన మహిళలతో మాట్లాడారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



అనంతపురం ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓట్లు అభ్యర్థిస్తున్న ఆళ్ల గోవింద్, అనంతపురం టౌన్ నాయకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళీ, 47 వ డివిజన్ ఇంచార్జ్ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట నారాయణ,45 వ డివిజన్ ఇంఛార్జ్ బిసి సెల్ నగర అధ్యక్షుడు పొలన్న, తెలుగు యువత నగర ఉపాధ్యక్షుడు వెంకటేష్, ఐటిడిపి నగర ప్రధానకార్యదర్శి మంజు.



సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జూమ్ ద్వారా మహిళలతో సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా అభివృద్ధికి చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన మహిళలతో మాట్లాడారు.

## మహిళా కుటుంబాలను ఆదుకోని వైసిపి



పేద మహిళా కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇవ్వని ప్రభుత్వం వైసిపి అని అనంతపురం జిల్లా తెలుగు దేశం పార్టీ మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి పి. తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచి, ఆర్థిక సహాయం అందకుండా, పేద మహిళా కుటుంబాలకు ఆర్థిక భరోసా లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ సాధించారని తెలిపారు. ముఖ్యంగా గతంలో రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు మహిళా కుటుంబాలకు ఆహార భద్రతకు ఉపయోగపడినాయి. పెళ్లికానుక, దుల్హాన్ పథకాలు ఎంతో మంది మహిళా కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించిన ఘనత చంద్రబాబు గారిదన్నారు.



సిబిఎన్ కనెక్ట్ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గం నుంచి పాల్గొన్న బీసీ జనార్ధన్ రెడ్డి

చైతన్యరథం

https://www.telugudesam.org/



రంగుల పండగ హెూలీ సందర్భంగా శుభాకాంక్షలు. ఈ హెూలీ భక్తి, ఆప్యాయత, స్నేహం, నమ్మకం అనే బంధాలతో జీవితాలని రంగుల హరివిల్లులా కాంతివంతం చేయాలని కోరుకుంటున్నాను.

– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# తెలుగు మహిళలతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జూమ్ ద్వారా మహిళలతో మాట్లాడారు.

శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ బి. కె. పార్థసారథి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవంను పురస్కరించుకొని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జూమ్ ద్వారా మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మహిళా అభివృద్ధికి చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన మహిళలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.







**కుప్పంలో...**

కుప్పంలో తెలుగు మహిళలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో మహిళాభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తే, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా అభ్యున్నతి లేకపోవడంతో పాటు కుటుంబాలు కల్తీ మద్యం కారణంగా ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**గిద్దలూరులో..**

ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక టిడిపి మహిళలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి పార్టీని ఆదరిస్తున్న మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన హయాంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## భూమిరెడ్డిని గెలిపించండి

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డోన్ నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి శ్రీ మన్నే సుబ్బారెడ్డి, పరిశీలకులు శావల దేవదత్ కలిసి 2వ విడత ప్రచారంలో భాగంగా రంగాపురం గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా 1 ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు



ఉలవపాడు పంచాయతీలోని కరేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయం ధ్వజస్తంభ ప్రతిష్ఠ, స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాలు గ్రామస్తులు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పలువురు నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థిని ఆదరించండి

ఎమ్మిగనూరు పట్టణంలోన మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులలో టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు పర్యటించి పట్టభద్రులను, ఉద్యోగులను కలిసి టీడీపీ అభ్యర్థిని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు మీటి వలిబాషా, ఆఫ్ఘాన్ వలిబాషా, తదితరులు పాల్గొన్నారు.





## యువతను మోసం చేసిన జగన్‌ను ఇంటికి సాగనంపండి



నాలుగు సంవత్సరాలు పరిపాలనలో ఉన్న ఉద్యోగస్థులకు సరిగా జీతాలు కూడా ఇవ్వని తుగ్లక్ రెడ్డిని ఇంటికి పంపాలని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. మంత్రాలయం మండలంలోని బూదురు గ్రామంలో క్లస్టర్ ఇన్ చార్జ్ యల్లారెడ్డి అధ్వర్యంలో తిక్కారెడ్డి పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థిని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు మంచి జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బూదురు మల్లికార్జున రెడ్డి , కో ఆర్డి నేటర్ విజయ్ రామిరెడ్డి, వగరూరు జి. రామిరెడ్డి, వీరారెడ్డి, సుగూర్ భాస్కర్ రెడ్డి, బూదురు సర్పంచ్ నాగరాజు. జి. వెంకటేష్ నల్లన్న, నాగప్ప, యాకుబ్, మోసప్ప, ఐటిడిపి లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిన జగన్ కి బుద్ధి చెప్పండి



జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో టౌన్ అధ్యక్షులు ముక్కన్న, టీడీపీ గ్రామ నాయకులు మునిస్వామి ఆధ్వర్యంలో దివాకర్ రెడ్డితో కలిసి మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థిని ఆదరించాలని కోరారు. టీడీపీ అధికారం రావాలి, సీఎంగా చంద్రబాబు కావాలి, తిరిగి యువతకు జాబ్ తప్పనిసరిగా వస్తుందని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## వైసిపీ నేతల గుప్పిట నిరు పేదల బియ్యం

రేషన్ బియ్యం పొరుగు రాష్ట్రాలకు పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతోంది. ఇందులో వైసిపి నేతలగు హస్తం, డీలర్లు కీలకపాత్ర ఉన్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దారిద్ర్య రేఖకు దిగున ఉన్న పేదల ఆకలి తీర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసరాలు పంపిణీ చేస్తున్నాయి. పేదల ఆకలి తీర్చాలన్న ఈ పథకం అమలు లక్ష్యం మాత్రం నెరవేరట్లేదు. సంక్షేమ లక్ష్యానికి విక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. ప్రజలకు చేరవలసిన రేషన్ బియ్యంని పక్కదారి పట్టిస్తూ అక్రమార్కులు పొరుగు రాష్ట్రాలకు తరలిస్తూ కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. రేషన్ బియ్యం మాఫియా పని చేస్తున్నట్లు. వీరికి అధికార పార్టీ నేతల అండదండలు ఉన్నాయన్నది బహిరంగ రహస్యమే. అధికార నేతలకు భయపడి అధికారులు కూడా విషయాయాన్ని పట్టించుకోవడం మానేశారు. అక్రమార్కులు సిండికేట్ గా ఏర్పడి రాత్రి వేళ లారీలు, మినీ వ్యాన్లు, ఆటో ట్రాలీలలో పొరుగు రాష్ట్రాలకు, జిల్లాలకు రహస్యంగా బియ్యాన్ని తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. చాలాకాలంగా ఇది అంతా సాగుతున్నప్పటికీ తెలిసి కూడా ప్రభుత్వం ఘర్షణంగా వ్యవహరిస్తోంది. పేదలకు ఆకలిని మిగులుస్తోంది.ప్రజా పంపిణీ వ్యవస్థలో అధికారులు, పోలీసులకు ప్రత్యేక అధికారాలు ఉన్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడడం కూడా మానేశారు.

ఒకవేళ అక్రమంగా తరలిపోతున్న బియ్యాన్ని పట్టుకున్న అధికార పార్టీ పెద్దల నుంచి బెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు, పోలీసులు భయపడి పోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే పంపిణీ సమయంలోనే అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. వాస్తవానికి రేషన్ బియ్యం కిలో ధర రూపాయి. కానీ డీలర్లు పేదలను ప్రలోభ పెట్టి ఏడు రూపాయలకు కొనేస్తున్నారు . ఇలా కొన్న బియ్యం రాష్ట్ర సరిహద్దులు దాటేస్తోంది. కొన్నిసార్లు అయితే స్థానిక మార్కెట్ లోనే బియ్యాన్ని అధిక ధరకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే ప్రతి నెల రెండుసార్లు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఒకసారి ఇచ్చి, చేతులు దులుపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల మాత్రం రెండుసార్లు ఇస్తున్నారు. రేషన్ బియ్యం గ్రామీణ ప్రాంతాల పేదలకు చేరడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కేంద్రం సరఫరా చేసిన బియ్యం రాష్ట్ర ప్రభుత్వం తానే ఇస్తున్నట్టుగా ప్రచారం చేసుకుంటుంది. చాలామందికి తెలియని రహస్యం ఇదే. బియ్యం తరలింపులో అక్రమార్కులు చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. బియ్యం లారీలకు అర కిలోమీటర్ ముందు సిండికేట్ సభ్యులు కార్లలో ప్రయాణిస్తుంటారు. పొరపాటున తనిఖీల్లో పట్టుబడిన తమ పేర్లు చెప్పకూడదని లారీ యజమానులు, డ్రైవర్లతో ముందస్తు ఒప్పందం కుదుర్చుకుంటారు. అందుకు అవసరమైన డబ్బును బియ్యం మాఫియా లారీ యజమానులకు, డ్రైవర్లకు ఇస్తున్నట్టు సమాచారం. దీనిని అరికట్టాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తున్నది.

# కట్టుకథల పునాదులపై అవినీతిని సృష్టిస్తున్న సిఐడి

హైదరాబాద్‌ను ఎలాగైతే చంద్రబాబుగారు ఐటీహబ్ గా మార్చారో, అదేవిధంగా విభజనా నంతర ఏపీలోని యువతకు, మెరుగైన ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీమెన్స్ సంస్థతో గతంలో టీడీపీప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. సీమెన్స్ సంస్థకు అధిపతిగా ఉన్న సుమన్ బోస్ తాను నిర్ణయించుకున్న కొందరికి ఏదో లబ్ధిచేకూర్చాడని మీడియాలో వచ్చిం ది. సుమన్ బోస్ చర్యకు చంద్రబాబుకి ఏమిటి సంబంధం? సీమెన్స్ అనేది జర్మనీకిచెందిన సంస్థ. అది 160కి పైగా దేశాల్లో దానికార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆ సంస్థ గుజరాత్ లోని యువతకు నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన శిక్షణ ఇస్తోందని తెలిసి, దానిపై స్టడీ చేశాకే, చం ద్రబాబు ప్రభుత్వం ఆసంస్థతో ఒప్పందంచేసుకుంది. సీమెన్స్ సంస్థ తప్పుచేస్తే దానికి టీడీపీ ప్రభుత్వం, చంద్రబాబు ఎలా బాధ్యులవుతారు?

సీమెన్స్ సంస్థకు సంబంధించిన ఒక డాక్యుమెంట్ ను ఇప్పుడు ప్రజలముందు ఉంచుతు న్నాం. అదిచూశాక జగన్, అతనిమంత్రులు, అతని అవినీతిమీడియా మాట్లాడాలి. టీడీపీప్ర భుత్వం సీమెన్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందంలో చాలాస్పష్టంగా, సీమెన్స్ సంస్థ ఏంచే యాలో, దాని అనుబంధసంస్థ అయిన డిజైన్ టెక్ ఏంచేయాలో చాలాస్పష్టంగా పేర్కొనడం జరిగింది. సీమెన్స్ సంస్థో, డిజైన్ టెక్ వారో తప్పులుచేస్తే, వాటికి టీడీపీ ప్రభుత్వానికి, చంద్ర బాబుగారికి ఏంటి సంబంధం? సీమెన్స్ సంస్థతప్పుచేస్తే, ఆ సంస్థతో గతంలో ఒప్పందాలు చే సుకున్న తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ ప్రభుత్వాలుకూడా తప్పుచేసినట్టేనా? వాటి గురించి జగన్ అతని మీడియా ఎందుకు ప్రశ్నించదు? సీమెన్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందానికి సంబంధించి టీడీపీ ప్రభుత్వం విడుదల చేసిన నిధులు బినామీ అకౌంట్ల నుంచి తిరిగి తెలుగుదేశం నేతల అకౌంట్లలోకి బదిలీ అయ్యాయంటున్నారు. ఎవరి అకౌంట్లలోకి ఎప్పుడు బదిలీ అయ్యాయో అదికూడా చెప్పండి. బట్టకాల్చి ముఖాన వేయడంకాదు. టీడీపీనేతల ఖాతాల్లోకి నిధులు ఎలావచ్చాయో, ఎటు నుంచి వచ్చాయో, ఆనేతలు ఎవరో బయటపెట్టండి. ఇష్టానుసారం ఆరోపణలు చేస్తే జగన్, అతనిప్రభుత్వంపై న్యాయపోరాటం చేస్తాం. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ప్రభుత్వపాలసీలతో లబ్ధిపొందినవారు, జగన్మోహన్ రెడ్డి, అతని కుటుంబసభ్యుల అకౌంట్లలోకి, వారికి చెందిన కంపెనీల ఖాతాల్లోకి డబ్బులు మళ్లించారని తాము గతంలో ఆధారాలతో సహా బయటపెట్టాము. ఇప్పటికీ దానికే కట్టుబడి ఉన్నాము. మేం చెప్పినవాటినే కేంద్రదర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీలు నిర్ధారించాయి. అలానే ఇప్పుడు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో చంద్రబాబుకి ఎలాంటి లబ్ధికలిగిందో, ఏ టీడీపీనేత ల అకౌంట్లలోకి డబ్బులు వచ్చాయో ఆధారాలు బయటపెట్టండి. కేవలంఆరోపణలు చేయడం , బట్టకాల్చి ముఖానవేయడం జగన్ కు, అతని ప్రభుత్వానికి, అతని అవినీతి మీడియాకు అలవాటైంది. సుమన్ బోస్, డిజైన్ టెక్ ఎండీ వికాస్ ఖన్వేల్కర్ కు మధ్యజరిగిన లావాదేవీలతో టీడీపీ ప్రభుత్వానికి ఏమిటి సంబంధం? సీమెన్స్ సంస్థతో టీడీపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంలో సంతకాలు పెట్టింది సుమన్ బోస్ కాదా? సీమెన్స్ సంస్థతో 6రాష్ట్రప్రభుత్వాలు గతంలో ఒప్పందాలు చేసుకున్నాయి. ఆయాప్రభుత్వాలు కూడా అవినీతికి పాల్పడ్డాయనే జగన్ అతని మీడియాఉద్దేశమా? జగన్, వైసీపీప్రభుత్వం, సాక్షి మీడియా ఇదేవిధంగా ఇష్టానుసారం ఆరోపణలుచేస్తే న్యాయపోరాటం చేసైనా వారికి బుద్ధిచెబుతాం. సీమెన్స్ సంస్థకు నిధులు విడుదలచేసిన ప్రేమచంద్రారెడ్డిని సీఐడీ, జగన్ ప్రభుత్వం ఎందు కు విచారించదు? తానే తప్పూచేయలేదని, చంద్రబాబే అంతాచేశాడని ప్రేమచంద్రారెడ్డి, జగన్ కు చెప్పాడా? సీమెన్స్ సంస్థకు రూ.375కోట్లు విడుదలచేశారని గంటాసుబ్బారావుని అర్థరాత్రి అరెస్ట్ చేశా రు. అదే సుబ్బారావు గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో జవహర్ నాలెడ్జ్ సెంటర్స్ కోసం పనిచేశారు. అతని తెలివితేటల్ని రాజశేఖర్ రెడ్డి లానే చంద్రబాబుగారు కూడా రాష్ట్రంకోసం ఉపయోగించుకున్నారు. అసలు నిధులు విడుదలచేసింది ప్రేమచంద్రారెడ్డి, అదే వ్యక్తి ఇప్పు డు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పనిచేస్తున్నారు. ఆయన్ని ఎందుకు సీఐడీ విచారించదు? ప్రేమచంద్రారెడ్డి నిధులువిడుదలచేస్తూ, చాలాస్పష్టంగా దానికి సంబంధించిన వివరాలన్నీ తె లియచేశారు. సీమెన్స్ సంస్థకు నిధులు ఇవ్వడానికిముందే, వారుఇచ్చే సాఫ్ట్ వేర్, ఇతరపరి కరాలకు సంబంధించి కేంద్రప్రభుత్వ సంస్థతో అంచనాలు రూపొందించారు. ఆ కేంద్రప్రభుత్వ సంస్థతో మొత్తం వాల్యుయేషన్ వేయించాక, నిధులు విడుదలచేయించే ముందు, మొత్తం ని ధులు ఒకేసారి ఇవ్వమని, వాల్యుయేషన్ నివేదిక వచ్చాకే ఇస్తామని, అప్పటివరకు దఫదఫాలుగా ఇస్తామని ప్రేమచంద్రారెడ్డి చాలాస్పష్టంగా తన నోట్ లో రాశారు. ఆ నోట్ ని జగన్, అతనిమీడియా ఎందుకు బయటపెట్టదు? చంద్రబాబు చెబితేనే తానునిధులు విడుద ల చేశానని ప్రేమచంద్రారెడ్డి, జగన్మోహన్ రెడ్డి చెవిలోచెప్పాడా? సీమెన్స్ సంస్థకు నిధులు ఊరికే ఇచ్చామో లేదో నిర్ధారించాల్సింది జగన్మోహన్ రెడ్డో, సజ్జలరామకృష్ణారెడ్డో కాదు. రాష్ట్ర ఖజానాలో నిధులుపరిమితంగా ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి ఆదేశాలప్రకారమే సంబంధి తశాఖల అధికారులు నడుచుకుంటారని, ప్రభుత్వాన్ని నడుపుతున్న జగన్ కు తెలియదా? సీమెన్స్ సంస్థతో గతంలో 6రాష్ట్రప్రభుత్వాలు ఒప్పందాలు చేసుకున్నాయి.. అవన్నీ కూడా అవినీతికి పాల్పడినట్టేనా? స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో చంద్రబాబు అవినీతిచేశాడని, సుమన్ బోస్ ను అడ్డుపెట్టుకొ నే ఇదంతా చేశాడని ఉత్తుత్తి ఆరోపణలు చేయడం కాదు. సుమన్ బోస్ తో గతంలో ఒప్పందాలు చేసుకున్న 6రాష్ట్రాల ముఖ్యమంత్రులుకూడా అవినీతికి పాల్పడ్డారా? 6రాష్ట్రాల్లో సీమెన్స్ సంస్థచేయని తప్పులు, ఏపీలోనే చేసిందా? అదేనిజమైతే మీ ప్రభుత్వంలోని సీఐడీ నిగ్గు తేల్చిన అంశాల్ని ఆయా రాష్ట్రప్రభుత్వాలకు జగన్ ప్రభుత్వం పంపించవచ్చుకదా! రూ.3,300 కోట్లకు సంబంధించి సీమెన్స్ సంస్థ యువత శిక్షణకు అవసరమైన సాఫ్ట్ వేర్, వస్తువులు, ఇతరత్రా పరికరాలు శిక్షణాకేంద్రాలకు ఇచ్చిందో లేదో ఎందుకుచెప్పరు? దానికి సంబంధించిన పత్రాలు ఎందుకు జగన్ ప్రభుత్వం బయటపెట్టదు?

అర్జా శ్రీకాంత్ గతంలో ఇచ్చిన నివేదిక నచ్చకనే ప్రభుత్వం మరలా అతన్ని విచారణకు పిలిచిందా? టీడీపీ పెద్దలఖాతాల్లోకి నిధులువస్తే, ఎలా వచ్చాయో, ఎటునుంచి వచ్చాయో జగన్ ప్రభుత్వం బయటపెట్టాలి. అర్జాశ్రీకాంత్ ఇదివరకే స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాల్లో యువత శిక్షణపొందిందని, అక్కడ మంచి శిక్షణఇస్తున్నారని జగన్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాడు. అతను ఇచ్చిన నివేదిక నచ్చకనే మరలా సీఐడీ విచారణకు పిలిచారు.

జగన్ అతనిప్రభుత్వం దురుద్దేశాలతో వేసే కమిటీలకు అనుగుణంగానే అధికారులు కూడా తప్పుడు నివేదికలు ఇవ్వాలా? అలా ఇవ్వకపోతే బలవంతంగా కొట్టించి మీకు నచ్చినట్టు రాయిస్తారా? శ్రీకాంత్ స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలలో జరుగుతున్నదాన్ని ఉన్నది ఉన్నట్టు తన నివేదికలో చెప్పడమే, ఆయనచేసిన తప్పా? సీమెన్స్ సంస్థతో టీడీపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందంలో మొత్తం బాధ్యత ఆసంస్థదే.




**పయ్యావుల కేశవ్**
టిడిపి ఎంఎల్ఏ, పీఏసీ ఛైర్మన్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



తన కుటుంబం కోసమే కాకుండా నేటి మహిళ సమాజం, దేశం కోసం కూడా తన శక్తి సామర్థ్యాలను పంచుతోంది. మహిళా సాధికారత దేశానికి, సంస్కృతికి గర్వకారణం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు. -దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# టిడిపితోనే మహిళలకు గుర్తింపు: అనంతకుమారి





అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డా.బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జూమ్ ద్వారా మహిళలతో సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మహిళా అభివృద్ధికి చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి ఆయన మహిళలతో మాట్లాడారు. రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్ చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు శ్రీమతి జాస్తి విజయలక్ష్మి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అమలాపురం పార్లమెంట్ అధ్యక్షురాలు శ్రీమతి రెడ్డి అనంతకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు తెలుగుదేశం పార్టీతోనే గుర్తింపు వచ్చిందని , తెలుగుదేశం పార్టీ మహిళకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని అన్నారు. అందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలియజేయాలని కోరారు. నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ హయాంలోనే డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు చేశారన్నారు. అన్ని రంగాలలో సమానంగా హక్కు కల్పించి మహిళలు ఎదగటానికి కారణమైన పార్టీ తెలుగుదేశంపార్టీ అని రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, నియోజకవర్గంలో రెడ్డి సుబ్రహ్మణ్యం శాసనసభ్యునిగా గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పెంకే అన్నపూర్ణ, వంజరపు రాజేశ్వరి, బళ్ళ లక్ష్మి , ఖండవల్లి దుర్గాదేవి, దొమ్మలపాటి విజయలక్ష్మి, వాసంశెట్టి నాగమణి, చొల్లంగి భానుప్రియ,సూదంశెట్టి వనిత, కోనాల అనంతలక్ష్మి, మాసాబత్తుల సత్యవతి, బొమ్మిడి సోమాలమ్మ, దుర్గ భవానీ, లావణ్య . అప్పయ్యమ్మ, పెందుర్తి జయలక్ష్మీ, పలివెల వరలక్ష్మి, వడగల శేషవేణి . వినకోటి జ్యోతి , రాయుడు గౌతమి, తటవర్తి సత్యవతి మరియు నియోజకవర్గ , మండల తెలుగుమహిళ కమిటీల సభ్యులు , స్వయం సహాయక సంఘాల మహిళలు , స్వచ్ఛంధ సంస్థల మహిళలు, తెలుగు మహిళలు హాజరయ్యారు.

**పి.గన్నవరంలో**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జూమ్ ద్వారా ప్రసంగించారు. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మరియు పి గన్నవరం నియోజకవర్గ ములలో మహిళా ఎంపీపీలు మహిళా సర్పంచ్లు, మహిళా ఎంపీటీసీలు డ్వాక్రా మహిళ సభ్యులు, మహిళా సాధికార సభ్యులు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అధితి గా పి గన్నవరం టు మెన్ కమిటీ కో కన్వీనర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు పాల్గొని ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప కులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, మహిళా సోదరీమణులతో కేకు కట్ చేయించి మహిళ సోదరిమనులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధితులకు అండగా టిడిపి

వేలేరుపాడు మండలం, కన్నాయిగుట్ట గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదం వలన ఇళ్లు పూర్తిగా దగ్ధం అయ్యి నిరాశ్రయులైన 27 కుటుంబాల వారిని నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలతో కలసి పరామర్శిం చారు. అధైర్య పడవద్దని, తెలుగుదేశం పార్టీ తరుపున అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కుటుంబానికి 25 కేజీల బియ్యం, 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం, దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా టేకూరు గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు ఇళ్లు దగ్ధం అయ్యి నిరాశ్రయులైన వారిని పరామర్శించి అక్కడ కూడా కుటుంబానికి 25 కేజీల బియ్యం, 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామంలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన సూపా రాంబాబు గారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు మొగపర్తి సొంబాబు, పారెపల్లి రామారావు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శులు గొంది నాగేశ్వరరావు, సున్నం నాగేశ్వరరావు, ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి జారం చాందినీ విద్యాసాగరిక, ఏలూరు జిల్లా తెలుగురైతు కార్యదర్శి గద్దె అబ్బులు, తెలుగురైతు ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం, ఏలూరు జిల్లా తెలుగురైతు కార్యదర్శి చీమల వెంకటేశ్వర్లు. ఎస్టి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మడకం రామకృష్ణ, ఉపాధ్యక్షులు తెల్లం వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయికృష్ణ, టీ నర్సాపురం మండల ప్రధాన కార్యదర్శి ఆచంట అనిల్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిన్నమనేని మదు. ఆచంట సూర్యనారాయణ, మక్కినవారి గూడెం సర్పంచ్ మెతుకుమిల్లి గోపాలరావు, ఏలూరు జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, వేలేరుపాడు మాజీ జడ్పీటిసి శాఖమూరి సంజీవులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శావిలి ఆనందరావు, కురిమెల్ల సుధాకర్, ఉప్పాటి వెంకట్రావు, పసుమర్తి భీమేశ్వరరావు, గన్నిన సూర్యచంద్రరావు, తూంపాటి దుర్గారావు, గద్దె ప్రసాద్, కుంజం ప్రసాద్, చోడెం అర్జున్, ఆండ్రూ శ్యామ్ కుమార్, పఠాన్ రసూల్ ఖాన్, కొవ్వాసి శ్రీను, ఎండపల్లి నాగు, కరుటూరి రాధాక్రిష్ణ, కోటిపల్లి ముత్యాలరావు, చాపర్ల శ్రీను, అమరవరపు వెంకన్న గార్లు తదితరులు పాల్గొన్నారు.



## అండగా ఉంటాం: జ్యోతుల నవీన్

పరుపుల రాజా కుటుంబానికి అండగా ఉంటామని జ్యోతుల నవీన్ స్పష్టంచేశారు. రాజా హఠాన్మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. వరుపుల రాజా మృతితో రాజా స్థానాన్ని తన సతీమణి సత్యప్రభ భర్తీ చేస్తారని టిడిపి కాకినాడ పార్లమెంట్ నవీన్ తెలిపారు. ఇప్పటికే పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు అంతా వరుపుల రాజా కుటుంబానికి అండగా వుంటామని హామీ ఇచ్చారు.

## రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలి: కోట్ల సుజాతమ్మ

టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ కోరారు.

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్తానంనుంచి బరిలో ఉన్న టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపుకోసం ఆలూరు మండలం తుంబళబీడు, హులేబీడు గ్రామాలలో భారీఎత్తున ప్రచారం నిర్వహించారు.

పట్టభద్రులు వారు మొదటి ప్రాధాన్యత ఓటు టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి వేసి ఆయనను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పట్టభద్రులు అలాగే తాలూకా స్థాయిలో వివిధ హెూదాలలో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు మరియు తెలుగుయువత, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

## మహిళా సాధికారతకు మరింత కృషి: మోదీ

న్యూఢిల్లీ : దేశ పురోగతిలో మహిళల పాత్రను ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మహిళలకు శుభాకాంక్షలు చెప్పారు. మహిళా సాధికారత కోసం తమ ప్రభుత్వం కృషిచేస్తూనే ఉంటుందని అన్నారు.



# నేడు ఈడీ ఎదుటికి కవిత ఢిల్లీ రావాలని సమన్లు

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు కుమార్తె కే కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గురువారం ప్రశ్నించనుంది. ఈ మేరకు ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి గురువారం రావలసిందిగా కవితకు సమన్లు పంపించింది. ఈ కేసుకు సంబంధించి భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) నేతను డిసెంబర్ 12న హైదరాబాద్‌లో సీబీఐ ఏడు గంటలకు పైగా ప్రశ్నించింది. మద్యం పాలసీ కేసుతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అరుణ్ రామచంద్ర పిళ్లైని మార్చి 13 వరకు ఈడీ కస్టడీకి ఢిల్లీ కోర్టు పంపించింది. అదేవిధంగా మద్యం వ్యాపారి అమన్‌దీప్ దాల్‌ను మార్చి 21 వరకు జ్యుడీషియల్ కస్టడీకి ఢిల్లీ కోర్టు పంపిన ఒక రోజు తర్వాత కవితకు సమన్లు వచ్చాయి. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కిక్‌బ్యాక్‌ల ద్వారా లబ్ధిపొందిన "సౌత్ కార్టెల్"లో కవిత భాగస్వామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది.



2021 నవంబర్‌లో ప్రారంభించిన ఢిల్లీ మద్యం విధానాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం గత సంవత్సరం ఉపసంహరించుకుంది. ఈ కుంభకోణంపై విచారణను సీబీఐకి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అప్పగించారు. "సౌత్ కార్టెల్" లాబీ నుంచి కిక్‌బ్యాక్‌లతో మద్యం పాలసీని సవరించేటప్పుడు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ. సీబీఐ రెండూ ఆరోపించాయి.

ఈ బృందంలో కవిత, ఆంధ్రప్రదేశ్‌లోని అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, అరబిందో ఫార్మాకు చెందిన శరత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన బీఆర్‌ఎస్ అధినేత గత ఏడాది డిసెంబర్‌లో 'సత్యమే గెలుస్తుంది' అని అన్నారు. ఈ కేసులో మరో నిందితుడైన ఆప్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను సీబీఐ కోర్టు మార్చి 20 వరకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించడంతో తీహార్ జైలులో ఉన్నారు. జంతర్ మంతర్ వద్ద మహిళా రిజర్వేషన్ బిల్లును డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు, మహిళా సంఘాలతో కలిసి గురువారం జరిగే ధర్నాలో పాల్గొనేందుకు తనను పిలిచారని. ఈ నేపథ్యంలో తన ఎదుట హాజరు కావాలని బుధవారం ఈడీ సమన్లు పంపించిందని కవిత చెప్పారు. అయితే, చట్టాన్ని గౌరవించే పౌరురాలిగా దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తాననని, కాకపోతే ధర్నా, ముందస్తు కార్యక్రమాల కారణంగా తాను దానికి హాజరయ్యే తేదీపై న్యాయపరమైన అభిప్రాయాలను తీసుకుంటానని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్చన గౌతమ్‌పై అనుచిత ప్రవర్తనకు ప్రియాంక పీఏపై కేసు



మీరట్ : తన కుమార్తెకు ప్రాణహాని ఉందని ఆరోపించిన పార్టీ సభ్యురాలు, నటి అర్చన గౌతమ్ తండ్రి ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా వ్యక్తిగత సహాయకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. గౌతమ్ తండ్రి ఫిర్యాదు మేరకు, సందీప్ సింగ్‌పై ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 504 (ఉద్దేశపూర్వకంగా అవమానించడం), 506 (నేరపూరిత బెదిరింపు) మరియు 509 (మహిళ యొక్క అణకువను కించపరిచే పదం, సంజ్ఞ లేదా చర్య), మీరట్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కింద కేసు నమోదు చేశారు. అతనిపై షెడ్యూల్డ్ కులం,షెడ్యూల్డ్ తెగ (అత్యాచారాల నిరోధక) చట్టం కింద కూడా అభియోగాలు మోపామని, పార్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కశ్మీర్ ప్రస్తావనకు పాక్‌పై భారత్ మండిపాటు

న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్‌పై పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఘాటుగా స్పందించింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మంగళవారం ఆయన ప్రకటనను నిరాధారమైన, రాజకీయంగా ప్రేరేపితమైనదని కొట్టిపారేశారు. మహిళలు, శాంతి, భద్రతపై భద్రతామండలి చర్చలో జమ్మూ-కశ్మీర్ అంశాన్ని పాక్ మంత్రి లేవనెత్తిన తర్వాత అలాంటి "ద్వేషపూరిత, తప్పుడు ప్రచారాలకు" ప్రతిస్పందించడానికి కూడా పాకిస్థాన్ అనర్హమైనదని ఆమె వ్యాఖ్యానించారు. 'నేను ముగించే ముందు, జమ్మూ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం గురించి పాకిస్థాన్ ప్రతినిధి చేసిన పనికిమాలిన, నిరాధారమైన వ్యాఖ్యలను కొట్టిపారేస్తానని ఆమె అన్నారు. 'మా దృష్టి ఎల్లప్పుడూ సానుకూలంగా, ముందుచూపుతో ఉంటుంది. మహిళలు, శాంతి, భద్రత ఎజెండా పూర్తి అమలును వేగవంతం చేయడానికి మా సమిష్టి ప్రయత్నాలు బలోపేతం చేయడానికి నేటి చర్చ చాలా ముఖ్యమైనది. మేము గౌరవిస్తాం. సమయం ప్రాముఖ్యాన్ని గుర్తించా'లని ఆమె పిలుపునిచ్చారు.

## సిసోడియాకు 'విపాసన సెల్' తిరస్కారం



న్యూఢిల్లీ- జైల్లో తమ పార్టీ నేత మనీష్ సిసోడియాను ఇతర ఖైదీలతో ఉంచుతున్నారని, 'విపాసన' సెల్‌ను తిరస్కరించారని ఆప్ జాతీయ అధికార ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ బుధవారం ఆరోపించారు. మనీష్ సిసోడియాను జైలులోని విపాసన సెల్‌లో ఉంచాలని అభ్యర్థన వచ్చిందని, దానిని కోర్టు ఆమోదించిందని భరద్వాజ్ చెప్పారు. కోర్టు ఆమోదం పొందినప్పటికీ, జైలు నంబర్ 1లో సిసోడియాను నేరస్థులతో ఉంచారని, ఇందుకు కేంద్రం సమాధానమివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో నిందితుడైన సిసోడియాను న్యాయమూర్తి ఈ నెల 20వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. సీనియర్ సిటిజన్ కోసం ఉద్దేశించిన తీహార్ జైలు నంబర్-1లో సిసోడియాను ఉంచుతారని అధికారులు గతంలో చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నాయకుడు భగవద్గీత, కళ్లద్దాలు, మందులు జైలుకు తీసుకెళ్లడానికి కోర్టు అనుమతించింది . విపస్సనా ధ్యానం చేయడానికి అనుమతించాలన్న అతని అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని తీహార్ అధికారులను ఆదేశించింది.

## మాణిక్ సాహా రెండోసారి ప్రమాణం

అగర్తల : సున్నితమైన సరిహద్దు రాష్ట్రమైన త్రిపుర ముఖ్యమంత్రిగా డెబ్బై ఏళ్ల బీజేపీ నాయకుడు మాణిక్ సాహా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. రతన్ లాల్ నాథ్, ప్రణజిత్ సింఘా రాయ్, సంతాన చక్మా, టింకూ రాయ్, బికాష్ దెబ్బర్మ సహా మరో ఎనిమిది మంది మంత్రుల చేత గవర్నర్ సత్యదేవ్ నారాయణ్ ఆర్య చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నావీ చోపర్ అత్యవసర ల్యాండింగ్

ముంబై : భారత నావికాదళ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ (ఏఎల్‌హెచ్) బుధవారం ముంబై తీరంలో ముగ్గురు సిబ్బందితో అత్యవసరంగా ల్యాండింగైంది. నౌకాదళ పెట్రోలింగ్ విమానం ద్వారా సిబ్బందిని రక్షించినట్లు అధికారి తెలిపారు. "భారతీయ నావికాదళం ఏఎల్‌హెచ్ ముంబై నుంచి తీరానికి దగ్గరగా రావడం గమనించి రెస్క్యూ నావల్ పెట్రోలింగ్ క్రాఫ్ట్ ద్వారా ముగ్గురు సిబ్బందిని సురక్షితంగా కోలుకునేలా చేసిందని అధికారి తెలిపారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు అధికారి తెలిపారు.

## అంధుల స్కూల్లో కలుషిత ఆహారం: ఏడుగురికి అస్వస్థత

ముంబై: విక్టోరియా మెమోరియల్ బ్లైండ్ స్కూల్, టార్డియోలో ఆరుగురు మైనర్లు సహా కనీసం ఏడుగురు పిల్లలు ఫుడ్ పాయిజనింగ్‌కు గురయ్యారని బీఎంసీ విపత్తు నియంత్రణ మంగళవారం తెలిపింది. హోలీ సంబరాల్లో పిల్లలు కొంత ఆహారం తిన్నారు, ఆ తర్వాత వారిలో కొందరికి అకస్మాత్తుగా కడుపు నొప్పి, వాంతులు ప్రారంభమయ్యాయి. ఇద్దరికి జ్వరం వచ్చింది. పిల్లలందరినీ బీఎంసీ నాయర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారి పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు తెలిసింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"అమెరికా నేతృత్వంలోని పశ్చిమ దేశాలు చైనాను అణగదొక్కేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నాయి. అవి దేశ అభివృద్ధి పథానికి పలు సవాళ్లు విసురుతున్నాయి".

– షీ జిన్‌పింగ్, చైనా అధ్యక్షుడు



# టిక్‌టాక్‌కు నిషేధపు 'టిక్'

## అమెరికా సెనెట్లో బిల్లు

హెరామ్ ' ప్రపంచం ' పరిమితి చట్టం: టిక్‌టాక్ నిషేధానికి మార్గం సుగమం చేసిన కొత్త ద్వైపాక్షిక బిల్లును శ్వేతసౌధం ప్రశంసించింది

వాషింగ్టన్ – చైనాకు చెందిన వీడియో షేరింగ్ యాప్ టిక్‌టాక్‌ను నిషేధించేందుకు అమెరికా అనుమతించే బిల్లును వైట్‌హౌస్ మంగళవారం స్వాగతించిందని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బిల్లుకు డెమొక్రటిక్ పార్టీకి చెందిన సీనియర్ సెనేటర్ మార్క్ వార్నర్, సౌత్ డకోటా రిపబ్లికన్‌కు చెందిన జాన్ థూన్, చట్టసభ సభ్యులు మద్దతు తెలపడం గమనార్హం. సెనేటర్లు వార్నర్, థూన్ నేతృత్వంలోని సెనేటర్ల ద్వైపాక్షిక సమూహాన్ని అభినందిస్తున్నాం. మంగళవారం రిస్ట్రిక్టింగ్ ది ఎమర్జెన్స్ ఆఫ్ సెక్యూరిటీ థ్రెట్స్ ఆ రిస్క్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్స్ టెక్నాలజీ యాక్ట్ ప్రవేశపెట్టారని సుల్లివన్ చెప్పారు.



కొన్ని విదేశీ ప్రభుత్వాలు సాంకేతిక సేవలను వినియోగించుకోకుండా నిరోధించడానికి అమెరికా ప్రభుత్వానికి ఈ బిల్లు అధికారం ఇస్తుందని, అమెరికన్ల సున్నితమైన డేటా, జాతీయ భద్రతకు ప్రమాదాన్ని కలిగించే విధంగా ప్రస్తుత పరిస్థితులున్నాయని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. సెనేట్ బిల్లు మరియు వైట్ హౌస్ మద్దతు టిక్‌టాక్‌కు వ్యతిరేకంగా రాజకీయ చర్యల్ని వేగవంతం చేశాయి. ఇది అమెరికా ప్రతినిధుల సభలో ప్రత్యేక చట్టం లక్ష్యం కూడా. అటు రిపబ్లికన్స్, ఇటు డెమొక్రాట్లు మద్దతు పలుకుతుండడంతో పార్లమెంట్ ఉభయసభలైన ప్రజాప్రతినిధుల సభ, సెనెట్లోను ఈ బిల్లుకు ఆమోదం లభించే అవకాశాలున్నాయి. టిక్‌టాక్ అధికారాలను అరికట్టడానికి చట్టం అవసరమనే ఆలోచనతో కాంగ్రెస్, వైట్‌హౌస్ సమలేఖనం చేయడంతో ఈ చట్టం రూపుదిద్దుకునే అవకాశాలు బాగా పెరిగాయి. టిక్‌టాక్ చైనీస్ యాజమాన్యంలో ఉన్న ఒక సంస్థ చేతుల్లో ఉంది. ఈ టిక్‌టాక్ యాప్‌లో అమెరికాలో దాదాపు 100 మిలియన్ల మంది సభ్యులుండగా ప్రపంచవ్యాప్తంగా బిలియన్ మంది వినియోగదారులుండడంతో సామాజిక మాధ్యమాల్లో ఎదురులేకుండా తయారైంది. ముఖ్యంగా ఈ యాప్‌నకు యువతరం దాదాపు బానిసలైనట్లు సమాచారం టిక్‌టాక్ గురించి జాతీయ భద్రతా సమస్యలను పరిష్కరించడానికి అధ్యక్షుడు బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌కు కాంగ్రెస్ నుంచి అదనపు అధికారం అవసరం లేదు. టిక్‌టాక్ నిషేధం అంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియన్ టిక్‌టాక్ వినియోగదారు లకు అమెరికా సంస్కృతి, విలువలు తెలియకుండా నిషేధించడమే కాగలదని సంస్థ ప్రతినిధులు వ్యాఖ్యానించారు. జనవరిలో యుఎస్ ప్రభుత్వ ఉద్యోగులు తమ పరికరాల్లో టిక్‌టాక్‌ను ఇన్‌స్టాల్ చేయకుండా నిషేధించిన తర్వాత ఈ చట్టం వచ్చింది.యూరోపియన్ యూనియన్‌తో పాటు కెనడా, డెన్మార్క్‌ల్లోని సివిల్ సర్వెంట్లు కూడా తమ ఫోన్లలో టిక్‌టాక్ కలిగివుండ కూడదనే ఉత్తర్వులు వెలువడ్డాయి.

## జెనిన్ శరణార్థులపై దాడి: ఆరుగురు పాలస్తీనియన్లు మృతి


జెనిన్ – ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ నగరం జెనిన్‌పై ఇజ్రాయెల్ సైన్యం మంగళవారం జరిపిన దాడిలో కనీసం ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారు. మరో పదిమంది గాయపడ్డారు. పాలస్తీనా అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఇజ్రాయెల్-పాలస్తీనా భూభాగాల్లో కొనసాగుతున్న హింస కొత్త అధ్యాయంలో తాజా రక్తపాత సంఘటన ఇది. ఇద్దరు ఇజ్రాయెలీ సోదరులను చంపినట్లు అనుమానిస్తున్న పాలస్తీనా సాయుధుడి ఆచూకీ కోసం ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) మంగళవారం మధ్యాహ్నం వెస్ట్ బ్యాంక్ పట్టణం హువారాలో వెతుకుతున్నప్పుడు ఈ ఘటన జరిగింది. పాలస్తీనా యువకుడి కోసం నిర్వహించిన ఆపరేషన్‌లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం జెనిన్ పశ్చిమ శివార్లలోని రద్దీగా ఉండే శరణార్థి శిబిరంలో భీకర కాల్పులు జరిగాయి. మంగళవారం మధ్యాహ్నం జెనిన్ శిబిరం శివార్లలో మెషిన్ గన్ కాల్పుల రౌండ్లు, పేలుడు పదార్థాల శబ్దం వినిపించింది. కనీసం ఏడు డ్రోన్లు ఆకాశంలో కనిపించాయి. మానవ హక్కుల సంఘాలు, వార్తా సంస్థల లెక్కల ప్రకారం ఈ సంవత్సరం ఇప్పటివరకు కనీసం 70 మంది పాలస్తీనియన్లు, వారిలో సగంమంది పోరాట యోధులు ఇజ్రాయెల్ కాల్పుల్లో మరణించారు. పాలస్తీనా దాడుల్లో 14 మంది ఇజ్రాయెల్స్‌ను చంపాయి. వారిలో ఒకరు తప్ప అందరూ పౌరులు.

## మెక్సికోలో కిడ్నాప్: ఇద్దరు హత్య

మెక్సికో – గత వారం మెక్సికోలో హింసాత్మక కిడ్నాప్ తర్వాత అదృశ్యమైన నలుగురు అమెరికన్లలో ఇద్దరు చనిపోయారని, మిగిలిన ఇద్దరూ సజీవంగా ఉన్నారని అధికారులు మంగళవారం తెలిపారు. జీవించి ఉన్న పౌరుల్లో ఒకరు గాయపడ్డారని తమౌలిపాస్ గవర్నర్ అమెరికో విల్లారియల్ చెప్పారు. అంతకుముందు, రెండు మృతదేహాలను సీబీఎస్ న్యూస్ గుర్తించినట్లు తెలిపింది. గాయపడిన వ్యక్తి యూఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కిడ్నాపర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు .హత్యకు గురైన ఇద్దరినీ అమెరికాకు తరలించే ఏర్పాట్లు చేపట్టారు. ఇంతకుమించి వివరాలు అందించేందుకు విదేశాంగ ప్రతినిధి నెడ్ ప్రైస్ నిరాకరించారు.

## ఇండో-పసిఫిక్ అంటే 'ఆసియన్ నాటో'

### అమెరికా వ్యూహం ఇదే: చైనా



బీజింగ్ – ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అమెరికా చేస్తున్న కుటిల యత్నాల ఎన్నటికీ ఫలించవని చైనా విదేశాంగ మంత్రి క్విన్ గ్యాంగ్ వ్యాఖ్యానించారు. ఆ ప్రాంతంలో 'ప్రత్యేకమైన బ్లాక్‌లు' ఏర్పాటు చేయడం ద్వారా ప్రాంతీయ సంస్కరణ పేరుతో చైనాను చుట్టు ముట్టడమే లక్ష్యంగా అమెరికా ప్రయత్నిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. బీజింగ్‌లో నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పీసీ) సందర్భంగా జరిగిన వార్తా సమావేశంలో చైనా విదేశాంగ మంత్రి క్విన్ గ్యాంగ్ పాల్గొన్నారు. చైనా ఏర్పడినప్పటి నుంచి ఇండో-పసిఫిక్ వ్యూహాన్ని, అలాగే అమెరికా, ఇండియా, జపాన్, ఆస్ట్రేలియాలతో కూడిన క్వాడ్ గ్రూపింగ్‌తో పాటు, ఆస్ట్రేలియా, బ్రిటన్‌తో కలిసి త్రిపక్ష భద్రతా ఒప్పందం (ఆయుకస్) పేరుతో చైనా ఎదుగుదలను నిరోధించేందుకు అమెరికా యత్నిస్తూనే ఉందని ఆయన అన్నారు. ' ఇండో-పసిఫిక్ వ్యూహం పేరుతో ఈ ప్రాంతంలో భద్రత, శ్రేయస్సును చూపిస్తూ స్వేచ్ఛ, బహిరంగమనే ప్రచ్ఛన్న వేషంలో ఆసియా-పసిఫిక్ వ్యూహాన్ని సిద్ధం చేయడం ద్వారా ఘర్షణ వాతావరణాన్ని సృష్టించడమే అమెరికా కుట్రని ఆయన ఆరోపించారు. మళ్లీ ప్రచ్ఛన్నయుద్ధం ఛాయలు రాజుకోకూడదని, ఉక్రెయిన్ తరహా సంక్షోభం ఈ ప్రాంతంలో పునరావృతం కారాదని ఆయన చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో సుస్థిరత కోసం భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చైనా తెలిపింది.

## జార్జియాలో 'ఫారిన్ ఏజెంట్ల చట్టం చిచ్చు

టిబిలిసి – మీడియా, ఎన్జీవోలకు విదేశీ సంబంధాలపై ఆంక్షలు విధించడంపై జార్జియాలో నిరసనలు, అల్లర్లు చెలరేగాయి. దాంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. వివాదాస్పద "విదేశీ ఏజెంట్ల" బిల్లును వ్యతిరేకిస్తూ రాజధాని టిబిలిసిలో వేలాది మంది ప్రదర్శనకారులు వీధుల్లోకి రావడంతో జార్జియన్ పోలీసులు మంగళవారం నిరసనకారులపై టియర్ గ్యాస్, వాటర్ ఫిరంగిని ప్రయోగించారు. ఒక నిరసనకారుడు, అల్లర్ల పోలీసుల చుట్టూ మోలోటోవ్ కాక్టెయిల్‌ను విసిరాడు. మంగళవారం ముందు జార్జియన్ చట్టసభ సభ్యులు ముసాయిదా చట్టానికి తమ ప్రాథమిక మద్దతు ఇచ్చిన తర్వాత ఈ ప్రదర్శన జరిగింది. ఇది అసమ్మతిని అణిచివేసేందుకు ఉపయోగించే రష్యా చట్టాన్ని గుర్తు చేస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి సంవత్సరాలలో, జార్జియన్ అధికారులు ప్రజాస్వామ్యంపై వెనక్కి తగ్గడం అంతర్జాతీయ విమర్శలకు దారితీసింది. బ్రస్సెల్స్‌తో టిబిలిసి సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. జార్జియన్ అధ్యక్షుడు సలోమ్ జౌరాబిచ్విలి ప్రదర్శనకారులకు మద్దతు తెలిపారు. చట్టాన్ని వీటో చేస్తామని హామీ ఇచ్చారు.

## ఐదుగురు మహిళల 'అబార్షన్‌కు నిరాకరణ' దావా

న్యూయార్క్ -తమ ప్రాణాలకు లేదా తమలోని పిండాలకు తీవ్రమైన ప్రమాదం ఉన్నప్పటికీ అబార్షన్లు చేయడానికి నిరాకరించారని చెప్పిన ఐదుగురు మహిళలు టెక్సాస్ రాష్ట్రంపై దావా వేశారు. దేశవ్యాప్తంగా అబార్షన్ యాక్సెస్‌ను నిలిపివేసిన నిషేధానికి వ్యతిరేకంగా గర్భిణులు చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఇదే మొదటిసారి. ఇద్దరు గర్భిణీలు మంగళవారం టెక్సాస్ కాపిటల్ మెట్లపై తమ బాధను వివరించాలని ప్రయత్నించారు. ఐదు దశాబ్దాల తర్వాత అబార్షన్‌కు రాజ్యాంగ హక్కును తొలగించిన జూన్‌లో న్యాయస్థానం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే! ప్రస్తుతం ఈ ఐదుగురు గర్భిణుల ఫిర్యాదు మహిళలకు 'విపత్కర హాని' అని పిలుస్తున్నారు.

## యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

పరీక్షల సమయంలో తాజా పండ్లు కూరగాయలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. కంటికి ఎక్కువగా బలాన్ని ఇచ్చే.. బీటా కెరోటిన్‌లో పుష్కలంగా ఉన్న ఆహార పదార్థాలను ఆహారంతో ఉండేలా చూసుకోండి.



హెల్ప్ డెస్క్

### షార్ట్ హెయిర్‌తో అదిరేటి స్టైల్స్



ఆడవాళ్ళ అందాన్ని జుట్టు మరింత పెంచేస్తుంది. అయితే అందరి ఇష్టాయిష్టాలు వేర్వేరుగా ఉంటాయి. అందరికీ ఒకటే నచ్చక్కర్లేదు. స్ట్రెయిట్ హెయిర్ ఉన్నవారు అందంగా కనబడాలంటే ఓపెన్ హెయిర్ బాగుంటుంది. స్ట్రెయిట్ హెయిర్ లుక్ మిమ్మల్ని అందంగా మార్చేస్తుంది. దీని మీద మీరు కొంచెం జ్యూలరీ పెట్టుకుంటే చాలా బాగుంటారు. కాబట్టి ఓపెన్ స్ట్రైట్ హెయిర్‌ని మీరు వేసుకోండి. ఇది మీకు బాగా సెట్ అవుతుంది. అలానే మీ హెయిర్ స్టైల్‌ని చూసి అంతా బాగుంది అని అంటారు.

### మ్యాచింగ్ కలర్స్.. లుక్స్ అదుర్స్

మీ స్నేహితురాలు వేసుకున్న ఎరుపు రంగు డ్రెస్ వావ్ అనిపించేలా ఉండొచ్చు.. అలాగని మీరూ ఆ రంగునే ఎంచుకుంటే పొరపాటు.. ఎందుకంటే.. శరీర ఛాయను బట్టి దుస్తుల రంగుల్ని ప్రయత్నించినప్పుడే అందంగా, ఆకట్టుకునేలా కనిపిస్తారు. మీరు తెలుపు, పసిడి ఛాయ అయితే మీకు ముదురు రంగులు అంటే.. నీలం, ఆకుపచ్చ డార్క్‌రెడ్ చక్కగా నప్పుతాయి. మెరిసే షిమ్మర్ దుస్తులూ బాగుంటాయి. వాటికి జతగా లేత గులాబీ రంగు లిప్‌స్టిక్, దానిపైకి గ్లిట్టర్ జెల్ ప్రయత్నిస్తే.. మీకిక తిరుగుండదు. చామనఛాయలో ఉన్నవారికి ఏ రంగులైనా బాగుంటాయి. ముఖ్యంగా గోల్డ్, గులాబీ, పండు ఎరుపు, వంగపువ్వు, ఊదా, నీలం, నలుపు రంగులు.. అయితే ఇలాంటివారు ముఖానికి వేసుకునే మేకప్ విషయంలో ఎంత పరిమితంగా ఉంటే అంత మంచిది. ఇలాంటివారు మెరుపుల జోలికి వెళ్లకపోవడమే మంచిది. కాస్త రంగు తక్కువ ఉన్నాం కాబట్టి అదనపు హంగులు జత చేస్తే అందంగా కనిపించేయవచ్చ నుకుంటారు చాలామంది. కానీ అది పొరపాటు. ఇలాంటివారు లేత రంగుల్ని ప్రయత్నించాలి. చర్మాన్ని మెరిపించేలా వెండి, రాగి, టెర్రకోట.. నగల్ని ఎంచుకుంటే ఇంకా ప్రత్యే కంగా కనిపిస్తారు.



## చదువు

ఏపీ పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టికెట్లను మార్చి 15 తర్వాత వెబ్‌సైట్‌లో పెట్టనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం కన్వీనర్ దేవానందరెడ్డి తెలిపారు.



### ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు సిద్ధంకండి

ఏడాది పొడవునా ఎంత శ్రద్ధగా చదివినా పరీక్షల సమయానికి ఎంతోకొంత ఆందోళన సహజం. 'చదివినవన్నీ పరీక్షలో వస్తాయో రావో.. సమయంలోగా అన్నీ రాయగలుగుతామో లేదో... అసలు చదివినవన్నీ గుర్తుంటాయో లేదో'- ఇలా రకరకాల సందేహాలు వస్తుంటాయి. ఇవన్నీ ఒత్తిడికి కారణమవుతూ పరీక్షల్లో సరైన మార్కులు రాకుండా చేస్తాయి. దీనికి ఆస్కారం ఇవ్వకుండా ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలంటే కొన్ని కిటుకులు పాటించాలి. 'సరిగా రాయలేనేమో.. అనుకున్న మార్కులు వస్తాయో..రావో... పరీక్షల ముందు సాధారణంగా విద్యార్థుల ఆలోచనలన్నీ ఇలాగే సాగుతుంటాయి. అనుమానాలూ వస్తుంటాయి. ముందుగా మిమ్మల్ని మీరు నమ్మితే సమస్యలను సులువుగా అధిగమించొచ్చు. నిజానికి అందరూ ఎక్కువ మార్కులు రావాలనే కోరుకుంటారు. అయితే మనం చేసే ప్రయత్నాలు కూడా అందుకు తగ్గట్టుగానే ఉండాలి. అందుకే ప్రతికూల ఆలోచనలు మన ప్రయత్నాలకు అవరోధం కలిగించకుండా చూసుకోవాలి. సానుకూలంగా ఆలోచిస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

సమాచారం

### ఐసీఆర్‌బీలో 526 పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ఇస్రో ఆధ్వర్యంలోని ఇస్రో సెంట్రలైజ్డ్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఐసీఆర్‌బి) 526 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్లు, జూనియర్ పర్సనల్ అసిస్టెంట్లు, యూడీసీ, స్టెనోగ్రాఫర్లు.
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 60 శాతం మార్కులతో/6.32 సీజీపీఏతో గ్రాడ్యుయేషన్/ డిప్లొమా. స్టెనోగ్రాఫర్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఏడాది పని అనుభవం. కంప్యూటర్ పరిజ్ఞానం.
వయసు: 28 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: రాతపరీక్ష/ స్కిల్ టెస్ట్/ కంప్యూటర్ లిటరసీ టెస్ట్/ స్టెనోగ్రఫీ టెస్ట్ ఆధారంగా. ఫీజు: రూ.100
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా.
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 20.12.2022.
దరఖాస్తుకు చివరి తేదీ: 09.01.2023

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'నాటునాటు పాట ప్రస్తావనకు వచ్చిన ప్రతిసారీ నా మదిలో మెదిలేది ఉక్రెయిన్‌లోని లొకేషనే. కీవ్‌లోని అధ్యక్ష రాజభవన ప్రాంగణంలో ఈ పాటని రూపొందించాం. ముందుగా ఇండియాలోనే తీయాలి అనుకున్నా.. వర్షాకాలం కావడంతో సాధ్యం కాలేదు.' - దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి





17

'రైటర్ పద్మభూషణ్' చిత్రం మార్చి 17వ తేదీ నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది.



## ప్రభాస్‌తో రిలేషన్‌పై క్లారిటీ ఇచ్చిన కృతిసనన్

కొంతకాలంగా ప్రభాస్, కృతిసనన్ రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై ప్రభాస్, కృతి ఎన్నోసార్లు అవి రూమర్స్ అంటూ కొట్టిపారేసారు. అయినా కానీ వీరిమధ్య రూమర్స్ ఆగడంలేదు. కాగా తాజాగా కృతి సనన్ ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌తో రిలేషన్‌పై క్లారిటీ ఇచ్చేసింది. గతంలో ఓ టీవీషోలో వరుణ్ ధావన్ కరణ్‌తో ముంబైలో లేని ఓ వ్యక్తి హృదయంలో కృతి ఉందని, ఇప్పుడు అయన దీపికాతో సినిమా చేస్తున్నాడని చేసిన వ్యాఖ్యలు వీళ్ల రిలేషన్‌పై వస్తున్న వార్తలకు మరింత బలం చేకూర్చాయి. ఇక అప్పటి నుంచి వీళ్లిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నట్లు రూమర్స్ ఊపందుకున్నాయి. కాగా తాజాగా ఇదే విషయాన్ని కృతిసనన్ వివరిస్తూ వరుణ్ చేసిన వ్యాఖ్యలతో తన ఫ్రెండ్స్ అందరూ కంగ్రాట్స్ అంటూ మేసేజ్ చేశారని, పెళ్లెప్పుడు అని అడిగారని చెప్పింది. అయితే మా మధ్య ఏమిలేదని బదులిచ్చినట్లు తెలిపిందే. ఇక ఆ సమయంలోనే ప్రభాస్‌కు ఫోన్ చేసి వరుణ్ చేసిన పనిని చెబితే.. అలా ఎందుకు చేశారని ప్రభాస్ అన్నట్లు వెల్లడించింది.



## ఆ విషయాన్ని చెప్పినందుకు నేనేమీ సిగ్గుపడట్లేదు : ఖుష్బూ

తన తండ్రి వల్ల తాను లైంగిక వేధింపులు ఎదుర్కొన్నానంటూ ఇటీవల ఖుష్బూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. "నాకు జరిగిన అన్యాయాన్ని ధైర్యం చేసి అందరికీ తెలిసేలా చేశాను. ఆశ్చర్యపోవడానికి ఏమీ లేదు. ఆ విషయాన్ని చెప్పినందుకు నేనేమీ సిగ్గుపడటం లేదు. నాపై ఆ దారుణానికి పాల్పడిన వ్యక్తి సిగ్గుపడాలి. మహిళలందరూ ధైర్యంగా ముందుకు అడుగు వేయాలి. మిమ్మల్ని కించపరిచే వాటిని ప్రోత్సహించకూడదు. నాకు జరిగిన దారుణాన్ని అందరితో చెప్పడానికి సమయం తీసుకొని ఉండొచ్చు. అదే మాదిరిగా ప్రతిఒక్కరూ తమకు ఎదురైన వేధింపులను వెల్లడించి.. తమ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నా" అని ఆమె వివరించారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా తొలి వన్డే మ్యాచ్ మార్చి 17వ తేదీ నుంచి జరగనుంది.



## నాలుగో టెస్టు మ్యాచ్‌ను ఆస్ట్రేలియా ప్రధానితో కలిసి చూడనున్న మోదీ

బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం భారత్-ఆస్ట్రేలియా మధ్య అహ్మదాబాద్‌లో ఆరంభమయ్యే ఆఖరిదైన నాలుగో టెస్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక అతిథిగా హాజరు కానున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని ఆల్బనీస్‌తో కలిసి ఆయన మ్యాచ్‌ను వీక్షించబోతున్నారు. ప్రపంచంలోనే పెద్దదైన మోదీ స్టేడియం సామర్థ్యం 1,32,000. కానీ ఒక మ్యాచ్‌కు హాజరైన అభిమానుల లెక్కల్లో మెల్‌బోర్న్ స్టేడియం (1,00,024)ది రికార్డుగా ఉంది. నాలుగో టెస్టులో 95 శాతం నిండినా.. మెల్‌బోర్న్ రికార్డు బద్దలు కావడం ఖాయం.

### ఉమెన్ ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

ఢిల్లీ x ముంబై
(సా.7.30 నుంచి)

# భారత్-ఆసీస్ నాలుగో టెస్టు నేడు
# తిప్పేస్తారా? బోల్తా పడతారా?



నాలుగో టెస్టుకు పిచ్‌ను సిద్ధం చేస్తున్నారు? తొలి మూడు టెస్టుల్లో గిరా గిరా తిరిగే పిచ్‌లతో తొలి రెండు టెస్టులను భారత్ తన ఖాతాలో వేసుకుంది. కానీ తర్వాతే వ్యూహం బెడిసి కొట్టింది. మరింత విపరీతంగా సహకరించిన ఇండోర్ పిచ్‌పై బోల్తా కొట్టడం రోహిత్‌సేన వంతయింది. అయితే నాలుగో టెస్టుకు ఎలాంటి పిచ్‌ను రెడీ చేస్తున్నారో అన్నదే ఇప్పుడు చర్చనీయాంశం. పిచ్‌కు సంబంధించి బయటికొచ్చిన చిత్రాలు దాని స్వభావంపై అస్పష్టతను మరింత పెంచేలా ఉన్నాయి. సొంతగడ్డపై ఆడుతుందంటే స్పిన్నే టీమ్‌ఇండియా ఆయుధం. ఇప్పుడు బోర్డర్-గావస్కర్ సిరీస్‌లోనూ అదే అస్త్రాన్ని సంధించింది. కానీ తర్వాతే వ్యూహం బెడిసి కొట్టింది. నాణ్యత విషయంలో తొలి రెండు టెస్టుల పిచ్‌లకు పాసు మార్కులతో సరిపెట్టిన ఐసీసీ.. మూడో టెస్టు పిచ్‌పై పెదవి విరిచింది. పేలవ రేటింగ్ ఇచ్చింది. "పిచ్ మరీ పొడిగా ఉంది. బ్యాట్‌కు, బంతికి సమతూకం లేదు. పిచ్ ఆరంభం నుంచే స్పిన్నర్లకు సహకరించింది. మ్యాచ్ ఆసాంతం బౌన్స్ అతిగా, అస్థిరంగా ఉంది" అని రిఫరీ క్రిస్ బ్రాడ్ తన నివేదికలో పేర్కొన్నాడు. తొలి రోజు నుంచే స్పిన్‌కు విపరీతంగా సహరించడమేంటని మాజీ ఆటగాళ్లు విమర్శించారు. శ్రీకాంతైతే ఆ పిచ్‌పై తానూ వికెట్లు తీసే వాడినని అన్నాడు. ఈ నేపథ్యంలో నిర్ణయాత్మక నాలుగో టెస్టుకు ఎలాంటి పిచ్ ఉండబోతుందన్న ఆసక్తి పెరిగింది. ఐసీసీ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించాలంటే టీమ్ ఇండియాకు విజయం తప్పనిసరి కావడంతో ఈ మ్యాచ్‌కు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

తెలంగాణ

చైతన్యరథం

# మహిళా రిజర్వేషన్‌ల కోసం టిడిపి పోరాటం

- రావుల చంద్రశేఖర రెడ్డి





చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఉండాలని మొదటగా తీర్మానం చేసింది తెలుగుదేశం పార్టీ అని ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాజకీయ పార్టీలు ఇష్టపడటం లేదన్నారు. బుధవారం ఎన్టీఆర్ భవన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆకాశంలో సగం జనాభాలో సగం. కానీ అనుకున్నంత స్థాయిలో మహిళలకు అవకాశాలు రాలేదని చరిత్ర చెబుతున్నదన్నారు. మహిళా రిజర్వేషన్ల తీర్మానాలు రాజ్యసభలోనే ఆగిపోయిందని, మహిళలు ఏకమై పోరాడితే ఎవరైనా దిగిరావాల్సిందే అని అన్నారు. మహిళలకు చట్టసభలో 33 శాతం రిజర్వేషన్ వచ్చి తీరాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానమన్నారు. మహిళలలో పోరాట పటిమ, ప్రతిభ ఉందని ఐరన్ లేడి ఇందిరా గాంధీ, శ్రీలంకలో సిరిమావో బండారు నాయకే, బ్రిటన్లో మార్గరేట్ థాచర్, అమెరికా ఉపాధ్యక్షురాలు కమల హ్యారిస్ వంటి ప్రముఖ మహిళలు ఎందరో స్ఫూర్తిగా నిలిచారన్నారు. దేశానికి రాష్ట్రపతిగా ద్రౌపతి ముర్ము ఉండడం మనందరికీ గర్వకారణమన్నారు. ఆస్తిలో మహిళలకు సమాన హక్కును కల్పించిన దేశంలోని మొట్టమొదటి పార్టీ తెలుగుదేశం అన్నారు. 25 సంవత్సరాల తరువాత కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఎన్టీఆర్ మహిళల కోసం మొదటి సారిగా మహిళా యూనివర్సిటీని తీసుకొచ్చారని చెప్పారు. మొట్టమొదటి సారిగా మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్ ఎన్టీఆర్ అమలు చేయగా, ఈ రిజర్వేషన్లను చంద్రబాబు 33 శాతానికి పెంచారని రావుల తెలిపారు. మొట్టమొదటి సారిగా రూ. 30తో పింఛన్ పథకాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారని గుర్తు చేశారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను మహిళల కోసం ఎన్టీఆర్, చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ అమలు చేసిందని అన్నారు. పునర్ నిర్మాణ, పూర్వవైభవం నినాదంతో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్తున్నదని అన్నారు. ఇందులో మహిళలు భాగస్వామ్యం కావాలని అన్నారు. టీడీపీ టీఎస్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తరుపున మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలను రావుల చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.

జాతీయ పార్టీ ఉపాధ్యక్షులు బిలువేరు కాశీనాథ్ మాట్లాడుతూ. మహిళలు తాము శక్తి వంతులమని గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. చంద్రబాబు నాయుడు డ్వాక్రాసంఘాలను తీసుకొచ్చారని, వీటిని తరువాత అందరూ కొనసాగిస్తున్నారని చెప్పారు. టీడీపీ రాష్ట్ర నాయకురాలు షకీలా రెడ్డి, గడ్డి పద్మావతి, సూర్యదేవర లత, జాటోతు ఇందిరా, సాయి తులసీ మాట్లాడుతూ మహిళల కృషే తెలుగుదేశం పార్టీకి మూల స్థంభం అన్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి మహిళలకు ఎంతో మేలు చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మహిళలు ధైర్యంగా ఉండడానికి కారణం ఎన్టీఆర్, చంద్రబాబు, తెలుగుదేశం పార్టీయే అన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో జీవించడానికి చంద్రబాబు డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చారని అన్నారు. పార్టీ ఎక్కడ ఉంది అన్న వారికి బుద్ధిచెప్పే విధంగా మనం పార్టీ కోసం పనిచేయాలని పార్టీ మహిళా శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి సుబ్బారావు, టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు ఆజ్మీర రాజునాయక్, షేక్ ఆరీఫ్, అశోక్ గౌడ్, పద్మాచౌదరి, అంజలీ గౌడ్, ధనలక్ష్మీ, ఆశాబంధు, స్వప్న, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనాభ్యుదయం తెలుగుదేశంతోనే సాధ్యం

-"ఇంటింటికి టిడిపి"లో బక్కని నర్సింహులు

"గిరిజనుల అభ్యున్నతి కోసం తెలుగుదేశం ప్రభుత్వం విశేష కృషి చేసింది. ఎన్టీఆర్, చంద్రబాబుల హయాంలో ఎస్టీల సంక్షేమం కోసం వినూత్న సంక్షేమ పథకాలు తెచ్చిందని" టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో జరిగిన "ఇంటింటి తెలుగుదేశం" కార్యక్రమంలో పాల్గొన్నారు. షాద్ నగర్ మండలం ఎల్లమ్మ గడ్డ తండాలో ఇంటింటికి పర్యటించారు, టిడిపి చేపట్టిన అభివృద్ధిపై రూపొందించిన కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ, " గిరిజనులకు 6% రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దే..రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలు, వెల్ఫేర్ హాస్టళ్లు, కళాశాలలెన్నో నెలకొల్పి గిరిజన బిడ్డల ఉన్నత చదువులు, ఉపాధికి తోడ్పడింది. చంద్రబాబు హయాంలో గిరిజన తండాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైయిన్లు, వీధి దీపాలను ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

విభజన తర్వాత రాష్ట్రంలో గిరిజనులపై దాడులు పెరగడం, సంక్షేమం కుంటుపడటంపై ఆవేదన చెందారు. రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని, తండాలన్నింటినీ మళ్లీ సంక్షోభంలోకి నెట్టారని, ఆడబిడ్డలపై అఘాయిత్యాలు పెరిగిపోవడంపై ధ్వజమెత్తారు. బిసి, ఎస్సీ, ఎస్టీ ముస్లిం మైనార్టీలంతా ఏకం కావాలని, తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు అంజయ్య, సత్యనారాయణ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి పూర్వవైభవం తేద్దాం

- వంచ శ్రీనివాస రెడ్డి

తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు అందరం కలిసికట్టుగా కృషిచేయాలని పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు వంచ శ్రీనివాస్ రెడ్డి పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ చొప్పదండి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జంగం అంజయ్య అధ్యక్షతన బుధవారం గంగాధర మండల కేంద్రంలో జరిగిన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ముఖ్యంగా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రజలకు శ్రీరామరక్ష గా ఉంటూ సుస్థిర పాలన అందించిన తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావల్సిన బాధ్యత మనపైన, ముఖ్యంగా ప్రజలపై ఉందన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన పథకాలు, సాధించిన అభివృద్ధిని వివరిస్తూనే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను జాగృతపర్చాలన్నారు.

**బీజేపీ నుంచి చేరికలు**

నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో కొడిమ్యాల మండలానికి చెందిన మ్యాక రమేశ్ తన అనుచరులతో బిజేపి ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.

**ఇంటింటికి తెలుగుదేశం**

సమావేశం అనంతర గంగాధర మండల కేంద్రంలో ఇంటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, తెలుగుదేశం హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, సాధించిన ప్రగతిపై పార్టీ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామెర సత్యం, సిరిసిల్ల నియోజకవర్గ ఆర్డినేటర్ ఆవునూరి దయాకరరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి భాస్కర శర్మ, మండల పార్టీ అధ్యక్షులు మల్యాపురం రాజేశం గౌడ్, అమిరిశెట్టి సుధాకర్, గుర్రం నర్సాగౌడ్, జనార్దన్, శ్రీనివాస్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కోరె గట్టయ్య వైద భూపతి, మోర భద్రేశం తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత కోసం డిఎస్‌సి 2008 అభ్యర్థుల కోసం నిర్వహిస్తున్న దీక్షలో బుధవారం పాల్గొని వారికి సంఘీ భావం తెలిపిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న తిరునగరి

తెలంగాణ

చైతన్యరథం



పునుగుపల్లిలో యువగళం పాదయాత్ర సందర్భంగా అటుగా వెళ్తున్న ఆర్టీసి బస్సు ప్రయాణికులకు బాదుడులో జగన్ దూకుడు... మూడు సార్లు ఆర్టీసి ఛార్జీలు పెంపు అంటూ ఫ్లకార్డ్ చూపించిన లోకేష్. నాలుగేళ్ల లో ఆర్టీసి ఛార్జీల రూపేన రూ.4 వేల కోట్ల దోపిడీ అంటూ ప్రయాణికులకు వివరించిన లోకేష్



టిటిడిపి పిలుపు మేరకు ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమం షాబునగర్‌లో బుధవారం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, పార్లమెంట్ పరిశీలకులు బంటు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. పట్టణ నాయకుడు వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిలకల వెంకన్న, ఉప్పలపాటి గోపాల కృష్ణ, మైనార్టీ నాయకులు నసీరోద్దీన్ బాబా, గంధం శ్రీనివాస్, మాక పంగు కాశయ్య మచ్చా సైదులు, నుసుమ్ నగేష్, చవల వెంకటేశ్వర్లు, పోట్ల శంకర్రావు, మీగడ కొండారెడ్డి ఏచూరి అనంతరాములు గర్దాస్ ప్రభాకర్ రూపావత్ రమేష్ నాయక్, సాయి పాల్గొని పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమంలను వివరించారు.

# టిడిపి హయాంలోని మహిళలకు రక్షణ

- మెట్టుకాడి శ్రీనివాస్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ టిడిపి కార్యాలయం నందు బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల నుంచి మహిళా కార్యకర్తలు అత్యధికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టు కాడి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు గారు స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళల సాధికారత కోసం సాధికారత కోసం ఆస్తిలో హక్కును స్థానిక సంస్థలలో కల్పించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళా సంఘాల ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి సహాయాలు అందజేస్తూ పెద్దపీట వేశాడు తెలుగుదేశం హయాంలోనే మహిళలకు రక్షణ విద్యా ఆర్థిక అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు అర్హులకు అందాయి. విజన్ 20 20 మరియు హైటెక్ సిటీ టెక్నాలజీ ద్వారా విదేశాల్లో సైతం ఐటి రంగంలో పనిచేస్తూ సాధికారత సాధించారు అందుకు భిన్నంగా ర్యాగింగ్లు అసమానతలు చోటుచేసుకున్నవి నేడు తెలుగుదేశం మరొకమారు అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని మహిళలు మహిళలు ముందుకు వచ్చి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు మహిళా



లీడర్‌లను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు సంధ్య సరస్వతి రాజేశ్వరి ఉమాదేవి అలివేలు పద్మావతి పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఓం ప్రకాష్, మహిళ నాయకులు ఉమాదేవి, రాజేశ్వరి, సుజాత , నాయకులు చెన్నయ్య, వెంకట రాములు, మురళీ, లక్ష్మయ్య, కేశవులు, శ్రీహరి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ టిడిపి ఆఫీస్‌లో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భూక్య సునీత మంగీలాల్, కోండపల్లి రామచంద్రమ్మ కోండపల్లి రామచందర్ రావు, సంపత్ వెంకటలక్ష్మి, సంపత్‌భిష్మ, దుర్గ, లక్ష్మి, సంతోష, సోమలక్ష్మి, అమ్మృత, రాదమ్మ, మౌనిక, రామమూర్తిలు పాల్గోన్నారు.



కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పెట్ మండలంలోని అల్లికన్ పల్లి, దుద్యాల, లగచర్ల, వాళ్లే నాయక్ తండ, ఈర్లపల్లి, బా పల్లి తండా, నాందార్ పూర్, తుంకిమెట్ల, బొంరాస్ పెట్, గ్రామాలలో బుధవారం ఇంటింటి తెలుగుదేశం ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామల వెంకటప్రసాద్, రాములు గుప్తా , మల్లేష్, వెంకటేష్, నర్సింలు, నాగభూషణం, జహీర్, రాములు తదితరులు పాల్గొన్నారు



అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునూతల మండలం ఉప్పరి పల్లి గ్రామంలో బుధవారం జరిగిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.రాములు, డాక్టర్ టి.మోపతయ్య తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వేములవాడ నియోజకవర్గంలో బుధవారం జరిగిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పులి రాంబాబు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, రామస్వామి గౌడ్, ప్రశాంత్ వినోద్ హెూలీ తదితరులు పాల్గొన్నారు.